విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

గురువారం 30 జనవరి 2025 8 పేజీలు

అభివృద్ధి పనులుపై సీఎంను కలసిన 'మాగుంట'

4లో

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి కలసి ఒంగోలు దగ్గర విమానాశ్రయం, ఒంగోలులో మ్యూజిక్, డాన్స్ కాలేజీ, గిద్దలూరు నియోజకవర్గంలోని కంభం చెరువు అబివృద్ధితోపాటు చెరువులోని 8 కొండలకు అష్టదిగ్గజాల పేర్లు పెట్టడం పలు అభివృద్ధి పనులను సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

– విశాలాంధ్ర, ఒంగోలు :

వైసీపీ పాలనలో రాష్ట్ర ఖజానా ఖాళీ

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

5లో

వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆర్థిక ఖజానాను ఖాళీ చేశారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందని టీడీపీ బాపట్ల పార్లమెంటు మాజీ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. రాష్ట్ర చరిత్రలో జగన్మోహన్ రెడ్డి పాలన తాకట్టు ముఖ్య మంత్రిగా నిలిచారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో జగన్ రెడ్డి కుటుంబం 8 లక్షల కోట్లు లూటీ చేసిందన్నారు. రాష్ట్రానికి గుండె కాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టారని మండిపడ్డారు. జగన్ తీరుతో రాష్ట్రానికి అప్పులు కూడా పుట్టని స్థితి ఏర్పడిందని తెలిపారు.

– విశాలాంధ్ర, మార్టూరు :

కూరగాయల మార్కెట్‌లో రగడ

- బకాయి అద్దెలు మొత్తం చెల్లించాలని భీష్మించుకున్న అధికారులు
- ఒకేసారి చెల్లించలేమని వాపోతున్న వ్యాపారులు
- అనధికార తాత్కాలిక షాపులను పూర్తిగా తొలగించిన మున్సిపల్ సిబ్బంది
- తాత్కాలికంగా వ్యాపారాలు నిలిపివేసిన వ్యాపారులు
- లబోదిబోమంటున్న చిరు వ్యాపారులు
- కూరగాయల ధరలకు రెక్కలు
- 2011కు ముందు కనిపించని అద్దెల లెక్కలు

విశాలాంధ్ర -ఒంగోలు :

దామోదర సంజీవయ్య కూరగాయల మార్కెట్‌లోని అనధికార షాపులపై, అద్దె బకాయిలపై మునిసిపల్ అధికారులు కన్నెర్ర చేశారు. మంగళవారం ఉదయం ప్రారంభమైన తాత్కాలిక అనధికార కూరగాయల షాపుల తొలగింపు బుధవారం కూడా కొనసాగింది. మంగళవారం కేవలం మునిసిపల్ సిబ్బంది మాత్రమే తాత్కాలిక షాపులను తొలగించగా, బుధవారం ప్రొక్లెన్లతో పూర్తిస్థాయిలో తొలగించారు. షాపుల యాజమాన్యం అధికారుల తీరుకు నిరసనగా బుధవారం మార్కెట్లోకి కూరగాయలను తెప్పించలేదు. కేవలం మంగళవారం మిగిలిపోయిన కూరగాయలు మాత్రమే అమ్మి వేసి షాపులను మూసివేశారు. అంతేకాకుండా తమ నిరసన ఆదివారం వరకు కొనసాగిస్తామని, అప్పటివరకు మార్కెట్లో ఒక కూరగాయల షాపు కూడా తెరుచుకోదని, కూరగాయల అమ్మకం జరగదని పేర్కొంటున్నారు. అయితే అధికారులు మాత్రం సంవత్సరాల తరబడి షాపుల అద్దెల బకాయిలు ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని వ్యాపారులపై ఒత్తిడి తెస్తున్నారు. అయితే మార్కెట్లో షాపులు అద్దెకి తీసుకున్న యజమానులలో కొంతమందితమ షాపులను మూసివేసి బహిరంగ స్థలంలో తాత్కాలిక షాపులను ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. అయితే వీటికి ఎటువంటి అనుమతులు లేవు. ఈ నేపథ్యంలో వ్యాపారులు మంగళవారం కలెక్టర్ కార్యాలయం ముట్టడించారు. అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఆ తర్వాత ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ను కలిశారు. దామచర్ల మిగతా 2 లో ...

బీసీలపై అనైతిక వ్యాఖ్యలు సరికాదు

- మార్కాపురం ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి
- బీసీ 139కులాల ఛైర్మన్ మిరియం శ్రీనివాసులు

4లో

బీసీలపై అనుచిత వాఖ్యలు చేసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డిపై ముఖ్యమంత్రి వెంటనే చర్యలు తీసుకోవాలని బీసీ 139కులాల ఛైర్మన్ మిరియం శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఒంగోలులోని ఎంసీప భవన్‌లో బుధవారం మాట్లాడుతూ యలగల వెంకటేశ్వర్లు విజయవాడలో మృతి చెందగా అతని స్వగ్రామమైన పొదిలి మండలంలోని సల్లూరు గ్రామంలో దహన సంస్కారాలు చేయుటకు పార్థివ దేహాన్ని స్వగ్రామం తీసుకువచ్చారన్నారు. సుమారు 20 గంటలు దహన సంస్కారాలు జరగకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

– విశాలాంధ్ర-ఒంగోలు :

బాలల భవిష్యత్తుకు భరోసా ఇద్దాం

కలెక్టర్ తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర - కనిగిరి :

ప్రతి బిడ్డ భవిష్యత్తుకు భరోసా ఇవ్వవలసిన బాధ్యత అందరిపైన ఉందని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. బాలల హక్కుల చట్టాలపై బుధవారం కనిగిరిలోని ఉర్దూ భవన్‌లో ఎంపీడీఓలు, ఎంఈఓలు, సీడీపీఓలు, అంగన్వాడి సూపర్వైజర్‌లకు నిర్వహించిన డివిజన్ స్థాయి అవగాహన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ఉగ్ర నరసింహ రెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలో బాలల సమగ్ర ఎదుగుదలకు ముఖ్యంగా బాల్యవివాహాలను నివారించి సాధికారత దిశగా బాలికలు ఎదిగేలా 'బంగారు బాల్యం' కార్యక్రమానికి రూపకల్పన చేశామన్నారు. బాల్యవివాహాలు, పోషకాహార లోపం స్థాయి నుంచి బాలల బంగారు భవిష్యత్తుకు ప్రథమ స్థానంలో ప్రకాశం జిల్లా ఉండేలా మార్పు తీసుకురావాల్సిన ఆవశ్యకతను ఆమె వివరించారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ దిశగా అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ ప్రస్తావించారు. బాలికల ఆరోగ్యం, సంతోషం, సురక్షిత, సాధికారత లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం సంబంధిత శాఖల అధికారులతో గ్రామ, మండల, డివిజన్ జిల్లా స్థాయిలో బంగారు బాల్యం కమిటీలను నియమించనున్నారు. విద్యార్థినుల డ్రాప్ అవుట్ ను నివారించడంతోపాటు బంగారు బాల్యం కార్యక్రమంపై వారికి అవగాహన కల్పించేలా జిల్లాలోని ప్రతి పాఠశాలలో ఒక టీచర్ ను నోడల్ ఆఫీసర్గా నియమించేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. బడి మానేసిన వారిని తిరిగి చేర్పించడం వారికి అవసరమైన నైపుణ్యాభివృద్ధి కల్పించడం కూడా ఈ కార్యక్రమంలో మిగతా 2 లో ...

అవార్డు గ్రహీతలకు సన్మానం

విశాలాంధ్ర-కొమరోలు : గిద్దలూరు పంచాయితీరాజ్ డీఈఈ ఎన్వి సుబ్బారెడ్డి, కొమరోలు-2 పంచాయితీ ఇంజనీరింగ్ అసిస్టెంట్ వి గురుప్రసాద్‌కు పంచాయితీరాజ్ ఏఈ జి వీరయ్య ఆధ్వర్యంలో బుధవారం సన్మానం నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ డీఈఈగా, ఉత్తమ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా వి.గురు ప్రసాద్‌లు ప్రశంసాపత్రాలు అందుకోవడం జరిగింది. పంచాయితీ రాజ్ ఏఈలు ఎస్ సుబ్బయ్య గిద్దలూరు, రంగస్వామిరెడ్డి రాచర్ల ఏఈ, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు సూర్య తేజ, ప్రసాద్‌రెడ్డి బ్రాహ్మణపల్లి, వెంకటేశ్వర్లు రాజుపాలెం, సూరి బాబు తాటిచెర్ల ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

గౌతమీ విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అవాస్తవం

డీఎంఅండ్ హెచ్ఓ వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-దర్శి : దర్శి పట్టణం అద్దంకి రోడ్ గౌతమి విద్యాసంస్థల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరగలేదని విద్యార్థుల పరిశీలించిన అనంతరం డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు తెలిపారు. 26,27 తేదీల్లో కళాశాలలో నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకల అనంతరం, ఉదయం ముగ్గురు విద్యార్థులకు జ్వరం రాగా దర్శి లోని ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి చికిత్స చేయించుకున్నారు. ఫుడ్ పాయిజన్ జరిగిందని వార్తలు షికార్లు చేసాయి. ఈ క్రమంలో డీఎంహెచ్ఓ కళాశాల క్యాంపస్‌ని పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించగా ఇవి సాధారణ వాతావరణ మార్పుల వల్ల జలుబు, జ్వరంగా నిర్ధారణ అయిందని, భయపడాల్సిన అవసరం లేదని తెల్చి చెప్పారు. సీజనల్ వ్యాధుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మెడికల్ హెల్త్ ఆఫీసర్, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

పంటల సాగులో మెళకువలు పాటించాలి

విశాలాంధ్ర-పిసీపల్లి : రైతులు పంటల సాగులో మెళకువలు పాటిస్తూ వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారుల సూచనలు పాటించి మంచి దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి కే ప్రకాష్ రావు సూచించారు. గురువారం మండలంలోని నేరేడుపల్లి మురుగమ్మి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించి రైతులకు సమగ్ర సస్యరక్షణ యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఖరీఫ్ 2024 సంవత్సరంలో కంది పంటకు పంట నమోదు చేసుకున్న రైతులు కంది కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకోవచ్చునని రబి 2024బి25 సంవత్సరంలో సాగు చేసిన పంటలకు ఈ క్రాఫ్ట్ ప్రాముఖ్యత ప్రస్తుతం అమలవుతున్న పథకాల గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే ప్రకాశరావు ఏ ఈ ఓ పుల్లయ్య గ్రామ వ్యవ సాయ సహాయకులు అఖిల్ సాయి ప్రియ రైతులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలో దద్దవాడ మరియు తాటిచెర్ల గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి కె.రాజశ్రీ ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర ప్రభుత్వము తీసుకొచ్చిన "ఫార్మర్ రిజిస్ట్రీ " కార్యక్రమాన్ని గురించి రైతులకు వివరించి,దీని ద్వారా ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను (ఐడి నంబర్) కేటాయించటం జరుగుతుందని తెలిపారు. గ్రామ వ్యవసాయ, ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ సహాయకులు ఫార్మర్ రిజిస్ట్రీ వెబ్సైట్లో రైతుల వివరాలు నమోదు చేస్తారు. రైతు రిజిస్ట్రీ పోర్టల్‌లో నమోదు చేసిన తర్వాత రైతుకు ప్రత్యేక సంఖ్యను కేటాయిస్తారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లో వెసలుబాటును కల్పించనున్నారు.

అర్హులు: భూమి గల రైతు, కౌలు రైతు, వ్యవసాయ కూలీ, వ్యవసాయ ఆధారిత వృత్తులపై జీవించేవారు.

ప్రభుత్వ పాఠశాలల మిళితంపై కసరత్తు చేయాలి

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రభుత్వ పాఠశాలల మిళితంపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక కసరత్తు చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు. విద్యా శాఖ అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన అందించాలని కలెక్టర్ చెప్పారు. బోధనపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మెరుగైన సమాజ నిర్మాణానికి మంచి పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ విషయాన్ని ఉపాధ్యాయులకు చెప్పాలని, అవగాహన కల్పిస్తూ వారిలో స్ఫూర్తి నింపాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు విద్యాబోధనపై ఆసక్తి చూపడం లేదన్నారు.దీంతో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య క్రమేపి తగ్గుముఖం పడుతుందనే సమాచారం అందిందన్నారు. ఏ అంశాన్ని అధికారులు పరిగణనలోకి తీసుకుని ఉపాధ్యాయులను చైతన్య పరచాలన్నారు. విద్యార్థులలో సామాజిక అంతరాలు తొలగించడం, ప్రతి గ్రామ పంచాయతీకి ఒక పాఠశాల ఉండేలా మిళితం చేసే ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పదో తరగతి పూర్తయిన విద్యార్థుల డ్రాప్ అవుట్స్‌ని గుర్తించి, కళాశాలల్లో చేర్పించేలా తల్లిదండ్రులను చైతన్య పరచాలన్నారు.విద్యార్థులలో సమానత్వంపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల మిళితంపై ఇప్పటికే తయారుచేసిన నివేదికను పున పరిశీలన చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, ఉప విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను చంద్రబాబు మరోసారి మోసం

మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

విశాలాంధ్ర - మార్కాపురం: బూటకపు హామీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిసారి మోసపుమాటలతో గద్దెనెక్కడం అలవాటుగా మారిందని మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీని ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఈసారి కూడా మోసపుమాటలతో గద్దెనెక్కి 8 మాసాలైందని ఈ తొమ్మిది నెలల్లో దాదాపుగా 1.18 లక్షల కోట్లు అప్పు తెచ్చారన్నారు. అయితే ఈ 8నెలల్లో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. అప్పులతో ఎక్కడ సంపద సృష్టించారో చెప్పాలన్నారు. కొత్తగా ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా వివిధ శాఖల్లో పనిచేస్తున్న లక్షల మంది ఉద్యోగులను తొలగిస్తున్నది నిజంకాదా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాంబాబు ప్రశ్నించారు. ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పుగా రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను నిర్మించాలని భావించి వాటిల్లో కొన్ని పూర్తిచేసి మరికొన్ని నిర్మాణ దశల్లో ఉంటే వాటిని మీరు మీ అనుచరులకు కట్టబెట్టాలనే ఆలోచనలతో ఆయా నిర్మాణాలను ఆఫ్ మీ ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలనే దుర్మార్గపు ఆలోచన చేసింది మీరు కాదా అన్నారు. మీ నాయకుల కోసం ఇసుక, మద్యం, మట్టి, ఫ్లయాష్ ఇకా దీన్నీ వదలకుండా దోచుకునే ప్రణాళికలు చేశారని. విమర్శించారు. ఎన్నికల సమయంలో కుప్పలుతెప్పలుగా హామీ ఇచ్చి అధికారం లోనికి వచ్చాక ఏఒక్కటి నెరవేర్చక పోవడంతో ప్రజలు బాబు మాటలు నమ్మి మోసపోయామని అంటున్నా రన్నారు. ఇదమైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి కూటమి ప్రభుత్వం మాట నిలుపుకోవాలని అన్నారు.

భవిష్యత్తుకు భరోసా ఇద్దాం

(మొదటిపేజీ తరువాయి)

భాగమన్నారు. వివిధ కారణాల వలన బాల్యవివాహాలు జరిగే బాలికలను ముందుగానే గుర్తించి వారి అవసరాలను తెలుసుకొని కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇస్తామని చెప్పారు. అర్హతను బట్టి ఆయా కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యేలా ఎంపీడీఓలు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మహిళ పోలీస్ తన పరిధిలోని సచివాలయంలో ఉన్న బాలికల వివరాలతో ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ బాలల బంగారు భవిష్యత్తు కోసం అధికార యంత్రాంగాన్ని సమన్వయంతో సమర్థంగా నడిపే కలెక్టర్ ప్రకాశం జిల్లాకు రావడం పై హర్షం వ్యక్తం చేశారు. గర్భం దాల్చిన దగ్గర నుంచి ప్రసవం వరకు తల్లిబిడ్డ ఆరోగ్యం, ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలాగా చూడడం, నవజాత శిశువులకు అవసరమైన టీకాలు, తల్లి బిడ్డకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పోషకాహారం, ఆరేళ్లలోపు పిల్లలకు ఆధార్ కార్డుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాలు తదితర అంశాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటారని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యంతో పాటు నియోజకవర్గంలో బాల్య వివాహాలు జరగకుండా ప్రజాప్రతినిధిగా తన వంతు సహకారం అందిస్తానని, అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన చెప్పారు. బాల్యవివాహాలు జరుగుతున్నప్పుడు అడ్డుకోవడం కంటే ఆ ఏర్పాట్లను ముందుగానే నిలువరించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని అన్నారు. ఈ దిశగా దృష్టి సారించి పని చేయాలని అధికారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, డీఎల్డీఓ శ్రీనివాస్ రెడ్డి, డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్, ఎంపీడీఓ హనుమంతరావు, ఇంచార్జ్ తహసిల్దార్ రవిశంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.అనంతరం రాష్ట్రంలోనే మొదటిసారిగా కనిగిరిలో ఏర్పాటుచేసిన గొర్రెలు, మేకల మండిని ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

కూరగాయల మార్కెట్‌లో రగడ

(మొదటిపేజీ తరువాయి)

జనార్దన్ రావు స్పందిస్తూ రెండు రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చినప్పటికీ, వ్యాపారులు తమ షాపులను మూసివేసి నిరసనను కొనసాగిస్తున్నారు.

ఘటనకు రాజకీయరంగు

కొత్త కూరగాయల మార్కెట్లో చోటు చేసుకున్న ఘటనకు రాజకీయరంగు అలుముకుంది. కేవలం వైసీపీ సానిభూతిపరుల షాపులు మాత్రమే కూల్చి వేశారని, అంతేకాకుండా వైసీపీకి చెందిన మహిళా నాయకురాలిపై కేసులు పెట్టడమే కాకుండా, ఆమె అనుచరులు పై కూడా కేసులు పెట్టారని వైసిపి నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు టిడిపి సానుభూతిపరుల షాపులను కూడా నేలమట్టం చేసి తమకు ఎటువంటి రాజకీయ రంగు లేదని తమ వైఖరిని తెలియజేశారు.

కూరగాయల ధరలకు రెక్కలు

కొత్త కూరగాయల మార్కెట్‌లో షాపులు మూసి వేయడంతో కూరగాయల ధరలకు రెక్కలు వచ్చాయి. కూరగాయలు దొరకటమే గగనమయ్యాయి. ఇతర జిల్లాల నుండి దిగుమతయే కూరగాయలు బుధ వారం ఒకటి రాలేదు. మంగళవారం మిగిలి పోయిన కూరగాయలను అన్ని వ్యాపారులు పూర్తిస్థాయిలో షాపులను మూసివేశారు. దీంతో కూరగాయలకు ఫుల్ డిమాండ్ వచ్చింది. మార్కెట్లోనే కాకుండా బయట షాపులలో ఎక్కడా కూడా కూరగాయలు కనిపించలేదు. ఉండ కూరగాయలను వ్యాపారులు అధిక ధరలకు ఫుల్ డిమాండ్తో అన్నారు. దీంతో సామాన్య ప్రజలు లబోదిబోమంటున్నారు. వెంటనే అధికారులు జోక్యం చేసుకొని షాపులను తీయిం చాలని కోరుతున్నారు.

2011కు ముందు కనిపించని బకాయిల లిస్టు

కూరగాయల మార్కెట్లో పరిస్థితికి స్పందించిన కొందరు వ్యాపారులు అద్దెపకాయిలు చెల్లించేందుకు ముందుకు వచ్చారు. మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి తాము 2011 వరకు చెల్లించామని, ఆ తర్వాత ఎంత బకాయి ఉందో తెలపాలని అధికారులను కోరారు. అయితే అధికారుల రికార్డులలో ఆ లెక్కలు ఎక్కడ కనిపించలేదు. అంతేకాకుండా కొంతమంది షాపుల యజమానుల పేర్లు కూడా మాయమయ్యాయి. దీంతో ఏం చేయాలో అర్థం కాక వ్యాపారాలు వెను తిరిగారు. బకాయిలు ఎంతో మొత్తం చెప్పాలని అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

సోమిదేవిపల్లిలో రైళ్లను నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర-రాచర్ల : ప్రకాశం జిల్లా ఒంగోలు పార్లమెంటు పరిధిలోని గిద్దలూరు నియోజకవర్గం సోమిదేవి పల్లి రైల్వే స్టేషన్‌లో రైలు ఆపాలని రీడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ డైరెక్టర్ మరియు పారా లీగల్ వాలంటరీ కత్తి అనోజిరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ప్రాంతం వర్ష దార వ్యవసాయ ఆదార ప్రాంతం అనుకూలమైనది ఈ ప్రాంతం నుండి ఎక్కువమంది ప్రజలు నిత్యవసర సరుకులకు వ్యవసాయం పరికరాల ఎరువుల మందులు కొరకు మిర్చి యార్డులకు ఆర్మీ ఉద్యోగాలు రిటైర్డ్ ఉద్యోగాలు వ్యాపారస్తులు విద్యార్థి విద్యార్థులు చదువు నిమిత్తం ఆరోగ్యం వ్యాధిగ్రస్తులకు అనుకూలమైన రైల్వే సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి కి రెండు సంవత్సరాల క్రితం 27 అక్టోబర్ నెల 20 22సోమిదేవపల్లె రైల్వే స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజల వినతి పత్రాలు పంపడమైనది ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం లేక దూరప్రాంత ప్రయాణాలకు ఇబ్బందులకు గురవుతున్నారు రైల్వే స్టేషన్ పరిధిలోని గ్రామాలకు సరైన బస్సు సౌకర్యం ఆటో సౌకర్యం లేక ప్రయాణికులు రైళ్లపై ఆధారపడుతున్నారని కూడా అధికారులు ఆపకపోతే ప్రయాణికులు పరిస్థితి ఏమిటని ప్రశ్నించడం మా కష్టాలను అధికారులు ప్రజాప్రతినిధులు గమనించి గుంటూరు నుంచి సికింద్రాబాద్ (17253) సికింద్రాబాద్ నుండి గుంటూరు (17254) గుంటూరు నుండి డోన్ (17228) డోన్ నుండి గుంటూరు (17227) గుంటూరు నుండి తిరుపతి (17261 తిరుపతి నుండి గుంటూరు(17227) వెళ్లే రైలు సోమిదేవపల్లి స్టేషన్లో నిలుపుదల చేయుటకు రైల్వే అధికారులు ప్రజాప్రతినిధులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

శానంపూడిలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

- రాత్రి అయితే మట్టి మాఫియా ఆగడాలు
- చోద్యం చూస్తున్న మైనింగ్, మండల అధికారులు

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండల పరిధిలోని శానంపూడి గ్రామంలో ఉన్న ఎర్ర మట్టిని తొవ్వుకొని సొమ్ము చేసుకుంటున్న పలువురి మట్టి మాఫియాపై ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం సింగరాయకొండ మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ నేపథ్యంలో వారు గతంలో ఎన్నిసార్లు అధికారులు వచ్చి పట్టుకునే ప్రయత్నం చేయగా మేము రాజకీయ నాయకులు అంటూ అధికారులను భయపెడుతూ పలువురు రాజకీయ బడా నాయకుల పేర్లతో అధికారులను భయపెడుతున్నారు. గత ప్రభుత్వంలో కూడా ఇలాగే జరిగిందని కొన్ని పత్రికల్లో కథనాలు వచ్చాయి ఆ తర్వాత నూతన ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి అన్ని శాఖలకు ఉత్తర్వులు జారీ చేస్తున్నప్పటికీ ఈ మైనింగ్ శాఖ మాత్రం నిద్ర మత్తులోనే ఉంది. ఇదే ఆసరాగా తీసుకున్న పలువురు మట్టి మాఫియా నాయకులు పగలు రాత్రి తేడా లేకుండా భారీ జెసిబిలతో టిప్పర్లు పెట్టి మట్టిని తరలిస్తున్నారు. దీని వల్ల శానంపూడి రహదారి గుంతల మాయం అవుతూ ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. పర్యవరణానికి ముప్పు అవుతుంది. భూగర్భ జలం అటుగంటుతుంది. ఇకనైనా అధికారులు ఈ మైనింగ్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని మండల రెవెన్యూ అధికారులును కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రావినూతల వెంకటేష్ మాదిగ, కో కన్వీనర్ మోజెష్ మాదిగ పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తపై దాడి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువులో వైసీపీ కార్యకర్తపై అగ్రకులానికి చెందిన టిడిపి నాయకులు దాడి చేసిన సంఘటన మండలంలోని మానేపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది. మానేపల్లి గ్రామానికి చెందిన ఎస్సీపాలెం యువకుడు కొండా అశోక్, అదే గ్రామానికి చెందిన బైరెడ్డి సంజీవరెడ్డి ఇద్దరు మిత్రులు కావడంతో మంగళవారం రాత్రి ఊరిబయట ఉన్న హోటల్ వద్ద కలవడంతో అశోక్ అనే అతను సంజీవరెడ్డిని ఏరా బాగున్నావా. ఏమి చేస్తున్నావ్ అని పలకరించాడు. సంజీవరెడ్డి ప్రక్కనే ఉన్న మిగిలిన వారు అరే అని పిలవడం ఏంటి అని అశోక్‌తో చిన్న పాటి ఘర్షణ జరగడంతో పాటు కులం పేరులో దుర్భాషలాడుతూ మా కింద బతకాలి మీరు మమ్మల్ని మీరు అరే అనేది ఎంటిరా అని చెప్పరా అని మాటలు అంటుండడంతో అక్కడ ఉన్న ఇద్దరిని, సర్దుబాటు చేసి పంపారు. రాత్రి 10.30 గంటల సమయంలో ఎస్సీపాలెంలోని ప్రజలు నిద్రిస్తున్న సమయంలో సంజీవర్ రెడ్డితో పాటు తమటం సుబ్బారెడ్డి, పాతకోటి అంజిరెడ్డి, బైరెడి చిన్న ఒసిబి రెడ్డిలతో పాటు మరికొందరు కలిసి అశోక్ ను ఇంటి నుంచి బయటకు పిలిచి దాడి చేశారు. దీంతో ముక్కు చీలడంతో పాటు తలకు బలమైన గాయాలు కావడంతో వైపాలెంలో వైద్యశాలలో ప్రమయు చికిత్సను నిర్వహించి ఒంగోలుకు రెఫర్ చేయడంతో, ఒంగోలుకు హాస్పటలకు తరలించారు. మానేపల్లి గ్రామానికి చెందిన సంజీవరెడ్డి గ్రామంలో జరిగే పలు గొడవల్లో ఇతని ప్రమేయం తప్పక ఉంటుందని గ్రామస్తులు చెబుతున్నారు.

కంది పంట రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

విశాలాంధ్ర - పొదిలి : రైతులు అందరూ తప్పని సరిగా కంది పంటను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి జైనులుబ్దిన్ అన్నారు. బుధవారం మండలంలోని కంభాలపాడు, నందిపాలెం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మార్కెట్ ధర తక్కువగా ఉంటే కంది కొనుగోలు కేంద్రాల దగ్గర అమ్ముకోవడానికి అవకాశం ఉండదని, కావున రైతులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అన్నారు. రబీలో వేసినటువంటి పంటలను పంట నమోదు చేయించుకోవాలని, అలాగేఈ కేవైసీ కూడా చేయించుకోవాలని తెలియజేశారు. మండల ఉద్యానవన అధికారి డి.సంధ్యా మాట్లాడుతూ ఉద్యానవన శాఖలో ఉన్నటువంటి వివిధ పథకాల గురించి రైతులకు తెలియజేశారు. రైతులు భాస్వరం ఎరువు ఎక్కువగా ఉండే వాటిని పూర్తిగా ఆపివేయాలన్నారు.

రెంటపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : రెంటపల్లి గ్రామంలో పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరమును నిర్వహించడం జరిగింది. డాక్టర్ నాగూరు మీరా మాట్లాడుతూ పశు వైద్య శిబిరములో భాగముగా గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందు తాపించటం జరిగింది. సుమారుగా 15 దూడలకు నులిపురుగులు మందు, 3500 గొర్రెలకు నట్టల మందు, 2 చూడిపరీక్షలు, 28 అనారోగ్యము గల పశువులను పరీక్షించటం జరిగింది. లేగ దూడలకి నులిపురిగు మందు తాపించటం జరిగింది. అనారోగ్యం గల పశువులను పరీక్షించి తగిన మందులు ఇవ్వటం జరిగింది. గర్భకోస పరీక్షలు, చూడి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పశు వైద్య శిబిరంకు గ్రామ సర్పంచ్, మండల పశువైద్య అధికారి డాక్టర్. నాగుల మీరా పాల్గొన్నారు.

ఉచిత పునరుత్పత్తి చికిత్స శిబిరం

విశాలాంధ్ర-సిఎస్ పురం : జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ వారి సౌజన్యంతో సిఎస్పురం మండలం కొమటికుంట్ల గ్రామంలో ఉచిత పునరుత్పత్తి చికిత్స శిబిరం మరియు పశు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎదకురాని పశువులను పరీక్షించి చికిత్స చేయడం జరిగింది. మరియు గర్భకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పశువులను పరీక్షించి చికిత్స చేయడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో ఎదకు వచ్చిన పశువులకు కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్లు చేయడం జరిగింది. అలాగే చూడు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 8 పశువులకు కృత్రిమ గర్భధారణ 15 చూడి పరీక్షలు 32 పశువులలో గర్భకోస సంబంధిత వ్యాధులకు చికిత్స అందజేయడం జరిగింది. మరియు 155 దూడలకు నట్టల నివారణ 567 సన్న జీవాలలో నట్టల నివారణ, 40 పశువులకు సాధారణ అనారోగ్య సమస్యలకు చికిత్స అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఎస్పురం పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.రమేష్,డిజిపేట పశు వైద్యశాల పశువైద్య అధికారి మునీర్, పామూరు మండల పశువైద్యశాల పశు వైద్య అధికారి డాక్టర్ సాయి,వెలిగండ్ల పశువైద్యశాల పశువైద్యఅధికారి డాక్టర్.హనుమాన్ అలాగే చింతపూడి సర్పంచ్ సరోజమ్మ పాల్గొన్నారు.

మన్నం వెంకటేశ్వర్లు మృతికి నివాళులు

విశాలాంధ్ర-పామూరు : మన్నం వెంకటేశ్వర్లు ఆకస్మిక మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీ 1వ వార్డు సభ్యులు (మాజీ డీలర్) మన్నం వెంకటేశ్వర్లు ఆకస్మిక మృతి చెందారు. బుధవారం వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, వివిధ ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, దేవరపు మాల్యాద్రి, గ్రామ కమిటీ అధ్యక్షులు మాల్యాద్రి పలుగురు నివాళులర్పించారు.

muthoot HOUSING FINANCE

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నేన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం : యు65922కెఎల్2010పిఎల్‌సి025624
కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణీ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517,
బ్రాంచ్ చిరునామా: శ్రీనివాస్, డి.నం.57-2-15, కిలారువారి వీధి, పంటకాలువ రోడ్డు, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010.
అధీకృత అధికారి: సంప్రదించు వ్యక్తి: ఓంకారేష్ జి, మొబైల్ నం.: 9902067892, Email Id: authorised.officer@muthoot.com

స్థిర ఆస్తుల విక్రయానికి ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 8(6)తో చదివే ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయ ప్రకటన.
రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) నుండి ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌కు రావల్సిన బకాయిలు ప్లస్ వడ్డీ తిరిగి పొందేందుకు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) కింద జారీ చేయబడిన డిమాండ్ నోటీసు (లు) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనంలోకి తీసుకోబడిన ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ కు తనఖా పెట్టిన/అధీనం చేసిన ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తులను "ఎచ్చట ఉన్నది అలాగే", "ఉన్నది ఉన్నట్లు", "అక్కడ ఉన్నది ఏమైనా" మరియు "రీకోర్స్ లేని పద్ధతిలో"" ఈ కింద పేర్కొన్న రుణాఖాతాల్లోని ఆస్తి(లు)లు విక్రయించబడునని ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) మరియు హామీదారు(లు)లకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. విక్రయం వెబ్ పోర్టల్: https://sarfaesi.auctiontiger.net/EPROC/ పై ఇ-వేలం ద్వారా నిర్వహించబడును.

ప. నం.	రుణఖాతా సంఖ్య /రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/ తనఖాదారు(లు) పేరు	మొత్తం బకాయి (రూ.లు) & వర్తించే భవిష్యత్తు వడ్డీ	స్వాధీన టైప్& తేదీ	తనిఖీ తేదీ మరియు సమయం	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు సొమ్ము డిపాజిట్ (ఇఎండి)	ఇ-వేలం తేదీ & సమయం	బిడ్ సమర్పణకు చివరి తేదీ
1.	MHFLPROCHI000005007888 1. గాదె లక్ష్మీనారాయణ 2. గాదె రజని	06-జనవరి, 2025 నాటికి రూ.11,88,034.98/-(పదకొండు లక్షల ఎనభై ఎనిమిది వేల ముప్పైనాలుగు రూపాయల తొంభై ఎనిమిది పైసలు మాత్రమే)	లాంఛనప్రాయ స్వాధీనత తేదీ: 16, డిసెంబరు-2024	04/ఫిబ్రవరి/2025, ఉ.11.00 గం. నుండి మ.03.00 గం.లు	రూ. 17,10,000/- (పదిహేడు లక్షల పదివేల రూపాయలు మాత్రమే)	రూ.1,71,000/- (లక్షా డెబ్బై ఒక్క వేలరూపాయలు మాత్రమే)	05-మార్చి-2025 ఉ.12.00 గం. నుండి మ.01.00 గం.లు	04-మార్చి-2025 ఉ.10.00 గం. నుండి సా.5.00 గం.లు
	హామీగా పెట్టిన ఆస్తి(లు) వివరాలు : బాపట్ల జిల్లా, మంతెనవారిపాలెం ఉప జిల్లా, నాగారం మండలం, ఎదుపల్లి గ్రామ పంచాయతీ, ఎదుపల్లి గ్రామంలో డోర్ నెం.241-12, డోర్ నెం.1-66, అసెస్‌మెంట్ నెం.166గా ఉన్న ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: పంచాయతీ సి.సి.రోడ్ 40.6 అడుగులు, దక్షిణం: చింతల నాగేశ్వర రావు స్థలం-54 అడుగులు. పశ్చిమం: విప్పరాల ఆదాం స్థలం-40 అడుగులు. ఉత్తరం: గాదె లక్ష్మీ నారాయణ మిగిలిన స్థలం-54.6 అడుగులు.							

నియమ నిబంధనలు: 1)ఈ ఇ-వేలం సర్ఫేసీ చట్టం, 2002 క్రింద ఉన్న మార్గదర్శకాల ప్రకారం ఈ కింద పేర్కొన్న నిబంధనలు మరియు షరతులకు లోబడి మరియు ఉద్దేశించిన బిడ్డర్లు సమర్పించాల్సిన ఆఫర్/టెండర్ డాక్యుమెంట్‌లో పేర్కొన్న నిబంధనలు మరియు షరతులకు కచ్చితంగా లోబడి ఉంటుంది. 2) అమ్మకం **"ఎక్కడ ఉందో అలాగే" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" "అక్కడ ఉన్నది ఏదైనా" మరియు "రీకోర్స్ లేకుండా"** షరతులతో విక్రయించబడును. 3) ఆసక్తిగల బిడ్డర్లు ఇ-వేలం పోర్టల్ అనగా https://sarfaesi.auctiontiger.net/EPROC/ నందు లభ్యమయ్యే నిర్దిష్ట బిడ్/ఆఫర్/టెండరులో ఆఫర్/బిడ్‌ను తప్పనిసరిగా "ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్" పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో తీసిన ధరావత్తు సొమ్ము డిపాజిట్ ("ఇఎండి")తో పాటు సమర్పించవలెను. ఆసక్తిగల బిడ్డర్ బిడ్/టెండరు/ఆఫర్ డాక్యుమెంట్స్‌తో పాటు కేవైసీ డాక్యుమెంట్లు అనగా పాన్‌కార్డు నకలు, బిడ్డర్ ఐడెంటిటీ ధ్రువీకరణ పత్రం మరియు చిరునామా ధృవీకరణ, పాస్‌పోర్ట్ నకలు, ఎన్నికల కమిషన్ కార్డు, రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ మొదలైనవాటి నకలు కూడా జతచేయాలి. 4) ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు మరియు సమాచారం మేరకు, ఆస్తి(లు)కి సంబంధించి అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం వెల్లడించినవి తప్ప, ఎటువంటి రుణభారాలు/క్లెయిమ్‌లు లేవు. అయితే ఎంహెచ్ఎఫ్‌సిఎల్ చట్టబద్ధమైన బకాయిలు/రుణభారాలు/ మూడవ పక్షం క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు/మునిసిపల్ పన్నులు, నిర్వహణ / సొసైటీ ఛార్జీలు, విద్యుత్ మరియు నీటి పన్నులు లేదా స్టాంప్ డ్యూటీ, జీఎస్టీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ ఛార్జీలు మరియు పేర్కొన్న ఆస్తులకు సంబంధించి విక్రయ ధృవీకరణ పత్రం రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ఏదైనా ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో సహా ఏదైనా ఇతర బకాయిలకు బాధ్యత వహించదు. విజయవంతమైన బిడ్డర్/కొనుగోలుదారు చెల్లించాలి. ఆసక్తిగల బిడ్డర్లు ఆసక్తిగల బిడ్డర్లు రుణభారాలు, ఆస్తి యొక్క టైటిల్ గురించి వారి స్వంత స్వతంత్ర విచారణలు చేసుకుని సంతృప్తి చెందాలి. 5) విజయవంతమైన బిడ్డర్/కొనుగోలుదారు తుది బిడ్ మొత్తంలో 25% (ఇప్పటికే చెల్లించిన 10శాతం ఇ.ఎం.డి సర్దుబాటు చేసిన తర్వాత) అధీకృత అధికారి బిడ్‌ను ఆమోదించిన తర్వాతి పని దినాలలోపు చెల్లించాలి. 6) అమ్మకపు ధరలో మిగిలిన 75% మొత్తాన్ని అధీకృత అధికారి విజయవంతమైన కొనుగోలుదారుకు అమ్మకం యొక్క ధృవీకరణను తెలియజేసిన 15 రోజులలోపు లేదా అధీకృత అధికారి రాతపూర్వకంగా మరియు పూర్తిగా వారి అభిప్రాయసారం అంగీకరించిన, పొడిగించిన వ్యవధిలోగా చెల్లించవలెను. విజయవంతమైన బిడ్డర్ చెల్లింపులో డిఫాల్ట్ అయితే, ఇప్పటికే డిపాజిట్ చేసిన మొత్తం జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని తిరిగి వేలానికి ఉంచబడుతుంది మరియు డిఫాల్ట్ చేసిన రుణగ్రహీతకు ఆస్తి మరియు మొత్తానికి సంబంధించి ఎటువంటి క్లెయిమ్ ఉండదు. 7) ఇఎండి డిపాజిట్ చేసిన ఆసక్తిగల బిడ్డర్ ఇ-వేలం పోర్టల్‌లోకి లాగిన్ అవ్వడంలో, బిడ్ సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలైన వాటిలో ఏదైనా సహాయం అవసరమైతే, పని దినాలలో కార్యాలయ వేళల్లో మా సర్వీస్ ప్రొవైడర్ **M/s e-Procurement Technologies Limited –** (అక్షన్ టైగర్), హెల్ప్‌లైన్ నం.లు: 9173528727 & 63518 96643, శ్రీ మౌలిక్ శ్రీమాలి ఇ-మెయిల్ ఐడి: **maulik.shrimali@auctiontiger.net** ని సంప్రదించవచ్చు మరియు ఏదైనా ఆస్తి సంబంధిత ప్రశ్నల కోసం పైన పేర్కొన్న విధంగా అధీకృత అధికారిని సంప్రదించవచ్చు. 8) ఎటువంటి కారణం చూపకుండానే ఏదైనా/అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి ఉంది. ఉద్దేశిత బిడ్డర్ల నుండి స్వీకరించబడిన అన్ని బిడ్‌లు ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌పై ఎటువంటి బాధ్యత/క్లెయిమ్ లేకుండా వారికి తిరిగి ఇవ్వబడతాయి. 9) హామీగా పెట్టిన ఆస్తిని తిరిగిపొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, సర్ఫేశీ చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ 8లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. 10) ఇక్కడ షెడ్యూల్ చేయబడిన వేలం ఏదైనా కారణం చేత విఫలమైతే, సెక్యూర్డ్ క్రెడిటార్ ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకం నిర్వహించి సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను అమలు చేయవచ్చని దయచేసి గమనించండి. 11) అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి మా వెబ్‌సైట్ https://muthoothousing.comమరియు ఎం/ఎస్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (అక్షన్ టైగర్) యొక్క వెబ్‌పోర్టల్ https://muthoothousing.com-(అక్షన్ టైగర్) మరియు యొక్క వెబ్ పోర్టల్ https://sarfaesi.auctiontiger.net/EPROC/ చూడండి.
ఇందుమూలంగా రుణగ్రహీతలు/హామీదారు(లు)/తనఖాదారు(లు లకు సర్ఫేశీ చట్టంలోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల్లోని రూల్ 8 & 9 ప్రకారం చట్టబద్ధ 30 రోజుల నోటీసు ఇవ్వడమైనది.

ప్రదేశం: ప్రకాశం, తేదీ: **29-జనవరి-2025** సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

ఉచిత పశు ఆరోగ్య వైద్య శిబిరం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని పెదరికట్ల గ్రామంలో పశు వైద్యాధికారి కె.శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్యవైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు కే.రాఘవయ్య ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పశువుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం గ్రామాలలో ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహిస్తుందని పశుపోషకులు గొర్రెల పెంపకం దారులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువైద్యాధికారి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ శిబిరం 40 దూడలకు నట్టల నివారణ మందు తాపించామని 35 లకు గర్భకోశ చికిత్సలు చేశామని, 22 గొర్రెలకు సాధారణ పరీక్షలు నిర్వహించి అవసరమైన వాటికి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గొర్రెలు మేకలలో చలికాలంలో వచ్చేది వ్యాధులను దృష్టిలో ఉంచుకొని టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకులుపశుపోషకులు గొర్రెలు మేకల పెంపకం దారులు పాల్గొన్నారు.

కాట్రగుంట పంచాయతీలో...

కాట్రగుంట పంచాయతీలో గొట్లగట్టు పశువైద్యాధికారిని వి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ శిబిరంలో పశువైద్యాధికారిని డాక్టర్ రాజలక్ష్మి మాట్లాడుతూ ఈ శిబిరంలో 3 165 గొర్రెలు మేకలకు 21 దూడలకు నట్టల నివారణ మందు తాపించామని, అనారోగ్యంతో ఉన్న పశువులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామన్నారు. పశువులలో గొర్రెల మేకలలో వచ్చేవి వ్యాధులు గురించి పోషకులకుఆరోగ్య సూచనలు సలహాలు చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచి గొంగటి మిరియమ్మ లేవి, ,మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు గొంగటి జెనిఫా, మాజీ ఎంపీటీసీ సభ్యులు కందిరి నాసరయ్య, నాయకులు గొంగటి కరుణయ్య, బాల గురవయ్య పశువైద్య సిబ్బంది పోషకులు పెంపకం దారులు పాల్గొన్నారు.

పురుగు నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రైతులు కంది పంటలో పురుగు నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని 20 మండల వ్యవసాయ శాఖ అధికారి శేషారెడ్డి తెలిపారు. బుధవారం యర్రగొండపాలెం మండలంలోని గంజివారిపల్లి, వెంకటాద్రిపాలెం గ్రామాలలోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న, కంది, పొగాకు, ఉలవపంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి, అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారి మాల్యాద్రి రెడ్డి, ఆయా గ్రామ సిబ్బంది మీరావలి, శ్రీలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

పెన్షన్లపై వైద్య బృందం తనిఖీ

విశాలాంధ్ర-పామూరు : అర్హత లేకుండా పొందుతున్న ఆరోగ్య పెన్షన్స్ ను రద్దు చేయుటకు వైద్య బృందం రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు చేపట్టింది. అందులో భాగంగా బుధవారం మండలంలోని కంభాల దిన్నె, లక్ష్మీ నరసాపురం, మోపాడు, పామూరు,2,3,4 గ్రామ సచివాలయ పరిధిలోని 18 పెన్షన్స్ను వైద్య బృందం తనిఖీలు చేస్తున్నట్లు ఎంపీడీవో బి సురేష్ తెలిపారు. వైద్య బృందంలో డాక్టర్ బి.అంజనేయులు, డాక్టర్ సౌజన్య, డాక్టర్ ఎం.విజయ కుమార్ సంబంధిత వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొంటున్నారు. వైద్య బృందం నేరుగా ఆరోగ్య పెన్షన్ పొందుతున్న ఇంటికి వెళ్లి ఆరోగ్య వివరాలను పరిశీలిస్తారని ఎంపీడీవో తెలిపారు.

బీసీలపై అనైతిక వ్యాఖ్యలు సరికాదు

- మార్కాపురం ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి
- బీసీ 139కులాల చైర్మన్ మిరియం శ్రీనివాసులు

విశాలాంధ్ర-ఒంగోలు : బీసీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డిపై ముఖ్యమంత్రి వెంటనే చర్యలు తీసుకోవాలని బిసి 139కులాల చైర్మన్ మిరియం శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఒంగోలులోని ఎంసిఏ భవన్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన పొదిలి మండలం సల్లూరు గ్రామానికి చెందిన యలగల వెంకటేశ్వర్లు విజయవాడలో మృతి చెందగా అతని స్వగ్రామమైన పొదిలి మండలంలోని సల్లూరు గ్రామంలో దహన సంస్కారాలు చేయుటకు పార్థివ దేహాన్ని స్వగ్రామం తీసుకువచ్చారన్నారు. అయితే గ్రామంలోని కమ్మ సామాజిక వర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు గ్రామంలో బీసీల పట్ల అనుచితంగా వ్యవహరించి సుమారు 20 గంటలు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 1:00 వరకు దహన సంస్కారాలు జరగకుండా అడ్డుకున్నారన్నారు. శవ రాజకీయాలకు పాల్పడినటువంటి పొదిలి మండల కల్లూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులకు వారి అండగా అధికార యంత్రాంగం అయినటువంటి పోలీస్ రెవెన్యూ వ్యవస్థను ఈ సంఘటన కు వాడుకొని ఈ గ్రామంలో బీసీలకు వైసీపీ పార్టీ ముద్ర వేసి వారిని అవమానపరిచి వారి పట్ల అనుచితంగా వ్యవహరించి వారిపై దురుసుగా వ్యవహరించమని పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావుకు ఆదేశాలు జారీ చేసి సమాజంలో అత్యధిక జనాభా కలిగినబీసీల ఓట్లతో గద్దెనెక్కిన మన అంశాన్ని మరిచి ఎమ్మెల్యే తీరు ఆయన వ్యవహరించడాన్ని తప్పు పట్టినటువంటి ప్రజా సంఘాలు దళిత బహుజనులు ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు.సల్లూరు ఘటన విషయం తెలిసిన 24 గంటల లోపే భారత చైతన్య యోజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని నింపిన రామచంద్ర యాదవ్ పై సంఘటన జరిగిన పది రోజుల తర్వాత స్థానిక శాసనసభ్యులు పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ఇది వైసీపీ ముసుగులో జరిగినటువంటి సంఘటనని, బీసీలు అమాయకులంటూనే వారిని పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయుటం, అదేవిధంగా పరామర్శకు వచ్చిన బోడెరామచంద్ర యాదవ్ పై వ్యంగ్యాస్త్రాలు మాట్లాడటం అతని అజ్ఞానానికి అవివేకానికి అహంకారానికి నిదర్శనమన్నారు. ఇటువంటి వారి పట్ల వ్యాఖ్యల పట్ల చంద్రబాబునాయుడు మరియు కూటమి ప్రభుత్వం బాధ్యత వహించాలని బిసి 139 కులాల చైర్మన్ మిరియం శ్రీనివాసులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సామ్రాజ్యం,బీసీవై పార్టీ జిల్లా నాయకులు నర్రావుల శ్రీనివాస్ వెంకటరమణ, తోకల వెంకటరమణ, విప్లవ రచయిత పిన్నిక శ్రీనివాస్, యాదవ జేఏసీ అధ్యక్షులు చిరుమామిళ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పశు ఆరోగ్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని నాగులుప్పల పాడు పశువైద్యశాల ఏడి డాక్టరు ఎస్ నాగభూషణం పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఉప్పుగుండూరువలో ఏర్పాటు చేసిన పశ ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం పశు పోషకులకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ తగిన నిధులు కేటాయించి వారి ఆర్థికాభివృద్ధికి దోహద పడుతుందని తెలిపారు. అందులోభాగంగా గోకులం షెడ్లు మంజూరు చేయడంతో పాటు ఉచిత ఆరోగ్యశిబిరాలు ఏర్పాటుచేసి పశువులకు వివిద వ్యాదులకు సంబందించి పరిక్షలు నిర్వహించి మందులు అందచేయడం జరుగుతుందనన్నారు నట్టల నివారణ, పశుగ్రాసాలసాగు, పశు భీమాపథకం తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు అందులో భాగంగా జనవరి 20 వతేది నుండి 31వ తేది వరకు గ్రామాల్లో పశు ఆరోగ్య శిభిరాలు నిర్వహిస్తున్నామన్నారు అనంతరం 150 పశువులకుగర్భకోశ వ్యాదులు చూడి పరిక్షలు నిర్వహించారు 5 వేల గొర్రెలు 150 పశువులు, 50దూడలకు నట్టల నివారణ మందు త్రాగించారు అదేవిదంగా చేకూరపాడు, దాసరివారి పాలెం తదితరగ్రామాల్లో ఆయా ఆస్పత్రి పరిదిలోని డాక్టర్లు ఆరోగ్య శిభిరాలు నిర్వహించి పశువులకు వైద్యపరిక్షలు నిర్వహించి మందులు అందచేసారు నట్టలనివారణ మందు త్రాగించారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు జాస్మిన్, లావణ్య, వెంకట సురేఖ, అనురాధ, వివిదగ్రామాల పశువైద్యశాలల సిబ్బంది పాడిరైతులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సీఎంను కలసిన 'మాగుంట'

విశాలాంధ్ర-ఒంగోలు : పార్లమెంటు సభ్యులతో జరిగిన పార్లమెంటరీ కమిటీ సమావేశంలో భాగంగా ఉండవల్లిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో నారా చంద్రబాబు నాయుడుని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి కలసి ఒంగోలు దగ్గర విమానాశ్రయం, ఒంగోలులో మ్యూజిక్, డాన్స్ కాలేజీ, గిద్దలూరు నియోజకవర్గంలోని కంభం చెరువు అభివృద్ధితోపాటు చెరువులోని 8 కొండలకు అష్టదిగ్గజాల పేర్లు పట్టడం గురించి లిఖిత పూర్వకంగా కోరారు. ఒంగోలు దగ్గర విమానాశ్రయం ఏర్పాటుకు ప్రకటన చేసినందుకు ముఖ్యమంత్రికి మరియు కేంద్ర విమానయాన శాఖ మంత్రికి మాగుంట శ్రీనివాసులురెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. విమానాశ్రయం ఏర్పాటుపై కేంద్ర నిపుణుల బృందం రాష్ట్ర నాయకులు మరియు అధికారులలో కలసి 22-01-2025 తేదీన ఒంగోలు సమీపంలోని అల్లూరు - ఆలూరు మధ్యన వున్న 657 ఎకరాల స్థలాన్ని పరిశీలించడం జరిగిందని, ఇందులో ప్రభుత్వస్థలం పోను మిగతా స్థలానికి కేవలం రూ.115 కోట్లు సరిపోతాయని, కనుక కేంద్ర పౌర విమానయాన మంత్రిని - అధికారులతో సంప్రతించి విమానాశ్రయాన్ని మంజూరు చేయించాలని కోరారు. ఒంగోలు పట్టణం సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకయని, భారతీయ సంగీత త్రయంలో, ఇద్దరు ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కళాకారులు - త్యాగరాజస్వామి మరియు శ్యామ శాస్త్రి ప్రకాశం జిల్లాకు చెందినవారని, కనుక జిల్లాలోని ఔత్సాహిక విద్యార్థులు - కళాకారులకు నాణ్యమైన శిక్షణ ఇచ్చుటకు సంగీతం మరియు నృత్యం విద్యల కళాశాలను ఒంగోలులో ఏర్పాటుచేయాలని మరియు శ్రీకృష్ణదేవరాయల వారి శకంలో గుండ్లకమ్మ - జంపలేరు నదుల గుండా కంభం మరియు బేస్తవారిపేట మండలాలలోని 19 గ్రామాలలోని 6,944 ఎకరాల ఆయకట్టుతో నిర్మించబడ్డ "ప్రపంచ వారసత్వ" కంభం చెరువు అభివృద్ధికి రూ.9.585 కోట్లు మంజూరు చేసి, చెరువులో వున్న 8 చిన్న కొండలకు అష్టదిగ్గజాలు అల్లసాని పెద్దన, నంది తిమ్మన, మాదయగారి మల్లన్న, దూర్జటి, పింగళి సూరన, రామరాజభూషణుడు, తెనాలి రామకృష్ణ పేర్లు పెట్టవలసినదిగా లిఖిత పూర్వకంగా కోరారు. దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

వైసీపీ పాలనలో రాష్ట్ర ఖజానా ఖాళీ

- గత ఐదేళ్లు ఏపీ ఆర్థిక వ్యవస్థ దివాళా
- జగన్ చరిత్రలో నిలిచిపోతారు
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

విశాలాంధ్ర - మార్టూరు : వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆర్థిక ఖజానాను ధ్వంసం చేశారని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు మాజీ అధ్యక్షులు,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.బుధవారం 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి చేసిన ఆర్థిక విధ్వంసంపై మీడియాతో మాట్లాడారు.రాష్ట్ర చరిత్రలో జగన్మోహన్ రెడ్డి పాలన తాకట్టు ముఖ్యమంత్రిగా నిలిచారని ఎద్దేవా చేశారు.గత ప్రభుత్వంలో జగన్ రెడ్డి కుటుంబం 8 లక్షల కోట్లు లూటీ చేసిందన్నారు.రాష్ట్రానికి గుండె కాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టారని మండిపడ్డారు.జగన్ తీరుతో రాష్ట్రానికి అప్పులు కూడా పుట్టని స్థితి ఏర్పడిందన్నారు.గత ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసిన జగన్ ఏపీని నాశనం చేశారన్నారు.వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించిందన్నారు. జగన్ రెడ్డి చేసిన అప్పులకు వడ్డీలు కట్టడమే పెద్ద గుది బండగా మారిందన్నారు.ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా కూటమి ప్రభుత్వం జగన్ రెడ్డి చేసిన అప్పులకు బకాయిలు చెల్లిస్తుందని పేర్కొన్నారు. ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు,వడ్డీ చెల్లింపు భారం లక్షా 40 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని ప్రభుత్వానికి అసలు వడ్డీ గుదిబండలా మారాయన్నారు.గడచిన ఏడు నెలల్లో ఆరోగ్యశ్రీ,ధాన్యం బకాయిలు,ఫీజు రీయంబర్స్ మెంట్ లాంటి జగన్ ప్రభుత్వ బకాయిలు రూ.22 వేల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందని పేర్కొన్నారు.

జగన్ పెట్టిన బకాయిలు ఇలా :

డిగ్రీ ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు 2,832 కోట్లు, ఫీజు రీయంబర్స్ మెంట్ రూ.450 కోట్లు,చిక్కీలు,కోడిగుడ్లు రూ.256 కోట్లు,వసతి దీవెన రూ. 989 కోట్లు, ఆరోగ్య శ్రీ బకాయిలు రూ.1800 కోట్లు, ధాన్యం బకాయిలు వైసీపీ 1600 కోట్లు,ఉద్యోగులకు బకాయిలు రూ. 20,000 కోట్లు,ఇరిగేషన్ కాంట్రాక్టర్ల బకాయిలు రూ.19,000 కోట్లు,గృహ నిర్మాణం బకాయిలు రూ.7,800 కోట్లు,ఉపాధి హామీ బకాయిలు రూ.2,100 కోట్లు ఇలా మొత్తం జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయి రూ.1.40 లక్షల కోట్లు ఉన్నాయన్నారు.ఈ స్థాయిలో గత ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టిన దాఖలాలు లేవన్నారు.తెచ్చిన అప్పులు ప్రభుత్వ ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు,అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు, జల్సాలకు ఖర్చు చేసి చేతివాటం చూపించారని మండిపడ్డారు. ఐదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి రూ.8 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని, భూకేటాయింపులు,గనుల తవ్వకాలు,సోలార్ అనుమతులు,ప్రతీ దాంట్లో ఆశ్రిత పక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లు సంపాదించారన్నారు. ఆంధ్రప్రదేశ్ గుండెకాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టిన మహా ఘనుడు జగన్ మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు.టీడీఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్ల కొనుగోళ్ళు,చివరకు రేషన్ బియ్యంలో కూడా చేతివాటం చూపారని,చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కీలు, కోడిగుడ్లు వంటి వాటిల్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

విశాలాంధ్ర - మార్టూరు : రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 15 రోజుల తర్వాత మృతి చెందిన విషయమై బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది వివరాల ప్రకారం మార్టూరులో నివాసం ఉంటున్న చిగురుపాటి శివశంకర్ తండ్రి శివయ్య(68) ఈనెల 12వ తేదీ తన టీవీఎస్ మోపెడ్ వాహనంపై స్థానిక కూరగాయల మార్కెట్ నుండి కూరగాయలు కొనుగోలు చేసి జాతీయ రహదారికి పడమర వైపు గల సర్వీసు రోడ్డులో ఇంటికి బయలుదేరాడు.ఈ క్రమంలో స్థానిక టీవీఎస్ షోరూం సమీపంలో శివయ్య వాహనానికి హఠాత్తుగా కుక్క అడ్డు రావడంతో వాహనం అదుపుతప్పి శివయ్య రోడ్డుపై పడి గాయపడ్డాడు. గాయపడిన శివయ్యను కుటుంబ సభ్యులు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో మృతి చెందాడు. మృతుని కుమారుడు చిగురుపాటి శివశంకర్ బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలి: ఏడిఏ ధనరాజ్

విశాలాంధ్ర - అద్దంకి : పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలని ఏడిఏ ధనరాజ్ రైతులకు సూచించారు.బుధవారం మండలంలోని రామాయపాలెం, తిమ్మాయపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు.ఏడిఏ మాట్లాడుతూ రసాయన రహిత వ్యవసాయాన్ని ప్రభుత్వం ప్రోత్స హిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో పురుగుమందులు వాడకుండా సాగుచేసిన శెనగ పంటను పరిశీలించారు. కార్యక్రమంలో ఏవో వెంకటకృష్ణ,వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, వ్యవసాయ సహాయకులు ఖాజాబీ పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు నమ్మొద్దు

-చీరాల మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు శీలం శ్యామ్‌బాబు,పంచుమర్తి వెంకట సాయిబాబు

విశాలాంధ్ర - చీరాల : ఉద్దేశ్యపూర్వకంగానే తమపై ఈపురుపాలెం గ్రామానికి చెందిన పరిశా మురళీ ప్రసాద్ దంపతులు సత్య దూరమైన ఆరోపణలు చేస్తూ భూకబ్జాలకు పాల్పడినట్లు,బెదిరింపులకు పాల్పడినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని చీరాల మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు శీలం శ్యామ్‌బాబు, పంచుమర్తి వెంకట సాయిబాబు ఆవేదన వ్యక్తం చేశారు.భూకబ్జాలకు,బెదిరింపులకు తాము పాల్పడినట్లు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయడంపై చీరాల మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు శీలం శ్యామ్‌బాబు, పంచుమర్తి వెంకట సాయి బాబులు స్పందించి బుధవారం పొలం వద్ద విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఇరువురం కలిసి 2011 సంవత్సరంలో నాశన చంద్రశేఖర్ వద్ద 65 సెంట్ల భూమిని ప్రభుత్వ నిబంధనలకు లోబడి కొనుగోలు చేయడంతో పాటుగా,ఆ భూమిపై సర్వ హక్కులు కలిగిన నాశన చంద్రశేఖర్‌తో పాటుగా ఆభూమిపై హక్కు కలిగిన అతని కుమారుల నుంచి చట్టప్రకారం రిజిస్ట్రేషన్ సైతం చేయించుకున్నామన్నారు.అప్పటి నుండి తాము ఆ పొలంలో వ్యవసాయం చేసుకుంటున్నామని,అయితే ఇటీవల కాలంలో పిడుగు రాళ్ల,వాడరేవు జాతీయ రహదారి అటుగా నిర్మాణం జరుగుతున్న క్రమంలో అటువైపు భూమి రేట్లు విపరీతంగా పెరగడంతో తమ సొంతమైన ఆ పొలాన్ని జాగ్రత్త చేసుకొనే క్రమంలో పెన్సింగ్ వేస్తున్న క్రమంలో ఫిర్యాదు దారులైన పరిశా మురళీ ప్రసాద్ దంపతులు ఎలాగైనా ఆ భూమిని దక్కించుకోవాలనే ఉద్దేశ్యంతో పెన్సింగ్‌ను అడ్డుకోవడంతో పాటు పొలంలో సాగుచేసిన మొక్కలను తీసివేసి తమపైనే దౌర్జన్యానికి తెగబడ్డారన్నారు.మాకు సొంతమైన పొలంలో రేకుల షెడ్డు నిర్మించే క్రమంలోను వివాదాలు సృష్టించారన్నారు. అయితే ఈ వరుస వివాదాలు,నిర్మిణాలను అడ్డుకోవడం పట్ల తాము సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటుగా తాము సైతం గతంలోనే తమ సమస్యలను పరిష్కరించమని కోరుతూ కలెక్టర్,ఎస్పీలకు ఫిర్యాదు చేశామన్నారు.తమ వద్ద ఈ భూమి (65 సెంట్ల పొలానికి) సంబంధించిన ఒరిజినల్ ధృవీకరణ పత్రాలు ఉన్నాయని,తమపై అసత్య ఆరోపణలు చేస్తున్న ఉద్దేశ్యం పూర్వకంగానే నకిలీ ధ్రువీకరణ పత్రాలతో తమపైనే అసత్య మైన అభియోగాలను చేయడంతో పాటుగా నకిలీ ధ్రువీకరణ పత్రాలతో ఉన్నతాధికారులను సైతం తప్పు ద్రోవపట్టిస్తున్నారని ఆరోపించారు. చట్ట వ్యతిరేకంగా నకిలీ పత్రాలతో ఉన్నతాధికారులను తప్పుద్రోవ పట్టించిన మా ఇరువురిలో ఎవరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

మంగమూరులో ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని మంగమూరు గ్రామం నందు బుధవారం జరిగిన మెగా పశు వైద్య శిబిరంలో పశువైద్యాధికారి డాక్టర్ పాకల చిరంజీవి 3102 గొర్రెలు మేకలు గేదెలు దూడలకు మెట్టల నివారణ మందును తాగించి ఉచితముగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంగమూరు టిడిపి అధ్యక్షులు అబ్బూరి శ్రీనివాసరావు ఒంగోలు నీటి సంఘం అధ్యక్షులు అధ్యక్షులు నల్లూరి కృష్ణారావు పశు వైద్య సహాయకులు వంశీకృష్ణ శైలజ చరణ్ కుమార్. తిరుపాలు పశు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

పురంధరదాసుల పద సాహిత్యం అద్భుతం

విశాలాంధ్ర - అద్దంకి : పురంధరదాసుల వారు రచించిన పద సాహిత్యం అద్భుతమని విశ్రాంత అర్జెడి దేవపాలన అన్నారు.కన్నడ పద కవిత పితామహుడు పురంధరదాసుల వారి 461 ఆరాధన కార్యక్రమం టిటిడి దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బుధవారం అద్దంకిలో జరిగింది. మెయిన్ బజార్‌లో ఉన్న పురందరదాసుల వారి విగ్రహానికి సాహితీవేత్తలు పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు.దేవ పాలన మాట్లాడుతూ పురందరదాసుల వారి విగ్రహం భారతదేశంలో రెండవ విగ్రహంగా అద్దంకిలో స్థాపించడం అద్దంకికి మణిహారం అన్నారు.విద్వాన్ జ్యోతి చంద్రమౌళి మాట్లాడుతూ పురందరదాసులు తన యావదాస్తిని పేదలకు పంచి దేశం మొత్తం తిరుగుతూ నాలుగు లక్షల పైచిలుకు కీర్తనలను రచించారన్నారు. కార్యక్రమంలో దాస సాహిత్య ప్రాజెక్టు అధ్యక్షులు చెన్నుపల్లి నాగేశ్వరరావు,మాజీ సర్పంచ్ చెన్నుపల్లి వెంకటేశ్వర్లు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.

బొల్లాపల్లి,తాటివారిపాలెంల్లో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - మార్టూరు : మండలంలోని రైతులు 2024 రబీ సీజన్‌లో సాగు చేస్తున్న పంటల వివరాలను స్థానిక రైతు సేవా కేంద్రాల ద్వారా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.అంజిరెడ్డి అన్నారు. మండలంలోని బొల్లాపల్లి, తాటివారిపాలెం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన స్థానిక రైతులతో మాట్లాడారు.ప్రస్తుతం శనగ పంట చివరి దశలో ఉన్నందున నీటి లభ్యత సరిగా లేక బెట్టకు వచ్చి తాలుగింజలు వచ్చే అవకాశం ఉన్నందున నివారణకై ఎకరాకు ఒక కిలో పొటాషియం నైట్రేట్ పిచికారి చేసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వివిఏ శ్రీచైతన్య, రైతు సంఘం నాయకుడు వి.కృష్ణమూర్తి,రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - అద్దంకి : వచ్చే నెల 1,2,3 తేదీల్లో నెల్లూరులో జరగనున్న సీపీఎం పార్టీ 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్ గంగయ్య పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. బుధవారం సీపీఎం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. గంగయ్య మాట్లాడుతూ మహాసభలకు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు హాజరవుతున్నారన్నారు.పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు హాజరై మహాసభలను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, రావులపల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో 439వ రక్తదానం

విశాలాంధ్ర - అద్దంకి : రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో బుధవారం 439వ రక్తదానం జరిగింది.రక్తహీనత సమస్యతో బాధపడుతున్న పట్టణానికి చెందిన కొత్త మాసు లక్ష్మీ కోటేశ్వరమ్మ (70)కి రోటరీ వారు చీమకుర్తి వెంకట అజయ్ బాబుని ప్రోత్సహించి అతని చేత రక్తదానం చేయించారు.రోటరీ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 439 మందికి రక్తదానం చేయించినట్లు రోటరీ బ్లడ్ డొనేషన్ డైరెక్టర్ చుండూరి మురళి సుధాకర్ తెలిపారు.కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు చప్పిడి వీరయ్య,తమన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కుంచలవారిపాలెంలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - చెరుకుపల్లి : పంట నమోదు కార్యక్రమం మండలంలోని కుంచలవారిపాలెం రాంబట్లపాలెం గ్రామాల్లో 92 శాతం వరకు పూర్తయిందని మండల వ్యవసాయ అధికారి ఏ.మహేష్‌బాబు అన్నారు.బుధవారం ఆయన నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు పలు సలహాలు సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు గ్రామాల్లో మిగిలిన ఎనిమిది శాతం రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు.అలాగే మండలంలో ఈ కేవైసీ నమోదు తక్కువగా ఉందని 100 శాతంలో అందరు రైతులు చేయించుకోవాలని తెలిపారు.అనంతరం నిర్వహించిన పంట పొలాల పరిశీలనలో భాగంగా మినుము పంట పొలాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు వ్యవసాయ విస్తరణాధికారులు దాసరి మాధవి,మిద్దె తిరుపతమ్మ,గ్రామ వ్యవసాయ సహాయకులు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

యూనిక్ ఐడితో సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని బుర్లవారిపాలెం, పిట్టువారిపాలెం గ్రామాల్లో బుధవారం మండల వ్యవసాయ అధికారి ఐ.సుమతి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మొక్కజొన్న,మినుము పంట పొలాలను పరిశీలించారు.ఆశించు పురుగులు వాటి నివారణ చర్యలు తెలిపారు.అనంతరం రైతు సేవా కేంద్రాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు.రైతులు ఏక పంట కాకుండా పలు పంటలు సాగు చేసి అధిక దిగుబడి పొందటంతో పాటు భూసారం కూడా బాగా అభివృద్ధి చేయవచ్చునన్నారు.రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి అగ్రీ స్టాక్‌లో పొలం పాస్ బుక్ ఆధార్ వివరాలు,ఆధార్‌తో అనుసంధానం అయిన చరవాణి నెంబరు ఇచ్చి,ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలన్నారు.తద్వారా 14అంకెల యునిక్ ఐడి పొందితే అన్ని ప్రభుత్వ పథకాలకు అర్హులు అవుతారని రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీశ్రావ్య,షేక్ ఆఫ్రియా జడ్ బిఎన్ఎఫ్ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

- శాప్ చైర్మన్ రవి నాయుడుతో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

విశాలాంధ్ర - మార్టూరు : గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.బుధవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాప్ చైర్మన్ రవి నాయుడుతో ఎమ్మెల్యే ఏలూరి భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ యువత శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకొని మెరుగైన ఆరోగ్యంతో మెలిగేలా కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా క్రీడల అభివృద్ధికి రవి నాయుడు చేస్తున్న కృషిని ఎమ్మెల్యే ఏలూరి అభినందించారు.శారీరక దారుఢ్యాన్ని,ఆరోగ్యాన్ని పెంపొందించుకునేలా ప్రతి ఒక్కరిని ప్రోత్సహించాలన్నారు.యువత మానసిక ఉల్లాసం కోసం ఏర్పాటు చేసిన ఏలూరి యూత్ ఫిట్నెస్ సెంటర్ సందర్శించాలని,క్రీడా వికాస కేంద్రాలను ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి పరుస్తున్నాయని రాష్ట్ర శాప్ చైర్మన్ రవి నాయుడు పేర్కొన్నారు.నియోజకవర్గాల్లో వివిధ ప్రాంతాల్లో ఇండోర్ స్టేడియంలో పెద్ద ఎత్తున నిర్మించిన ఘనత తెదేపా ప్రభుత్వానికి చెందుతుందన్నారు.ఈ సందర్భంగా ఇసుక దర్శి ఏలూరి క్యాంపు కార్యాలయంలో యూత్ ఫిట్నెస్ కోసం జిమ్‌లను ఏర్పాటు చేయడంపై రవి నాయుడు ఏలూరిపై ప్రశంసలు కురిపించారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్థిక వ్యవస్థ దివాళా

ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల : గత వైకాపా ప్రభుత్వ హయాంలో జగన్ చేసిన ఆర్థిక విధ్వంసం రూ. 10 లక్షల కోట్లు అప్పుతో ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 7 నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీయంబర్స్ మెంట్ లాంటి జగన్ ప్రభుత్వ బకాయిలు రూ.22 వేల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందన్నారు. రాష్ట్రానికి అప్పులు కూడ పుట్టని స్థితి ఏర్పడిందని ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లించటం చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండలా మారిందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో డిగ్రీ ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు రూ. 2,832 కోట్లు, చిక్కి లు, కోడిగుడ్లు - రూ.256 కోట్లు, వసతి దీవెన - రూ.989 కోట్లు, ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.1800 కోట్లు, ధాన్యం బకాయిలు రూ.1600 కోట్లు, ఉద్యోగులకు బకాయిలు - రూ. 20,000 కోట్లు, ఇరిగేషన్ కాంట్రాక్టర్ల బకాయిలు - రూ.19,000 కోట్లు, గృహ నిర్మాణం బకాయిలు - రూ.7,800 కోట్లు, ఉపాధి హామీ బకాయిలు - రూ.2,100 కోట్లు కలిపి జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయి రూ.1.40 లక్షల కోట్లు ఉన్నవన్నారు. ప్రభుత్వ ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు, జల్సాలకు ఖర్చు చేసి తినేశారని విమర్శించారు. భూకేటాయింపు లు, గనుల తవ్వకాలు, సోలార్ కు అనుమతులు ఇలా ప్రతి దాంట్లో ఆశ్రిత పక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లు సంపాదించారన్నారు ఆంధ్రప్రదేశ్ గుండె కాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టి నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు నాయుడు నిరంతరం పాటుపడు తున్నారని తెలిపారు.

బాపట్ల మున్సిపల్ ఎన్నికలపై స్పష్టత ఇవ్వాలి

జై భీమ్ రావ్ భారత పార్టీ జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్నా నేటికీ బాపట్ల మునిసిపల్ ఎన్నికలపై స్పష్టత లేదని ఎన్నికలు ఎప్పుడు పెట్టేది స్పష్టత ఇవ్వాలని జై భీమ్ రావ్ భారత పార్టీ జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2014 మార్చి నెలలో మున్సిపాలిటీ కౌన్సిలర్ ఎన్నికలు జరిగాయని ఆ తరువాత ఎన్నికలు జరగలేదన్నారు.బాపట్ల పట్టణంలో 34 వార్డుల్లో సైడ్ కాలవల్లో మురుగునీరు పోక ఎక్కడబడితే అక్కడ మురుగునీరు నిల్వ ఉంటుందన్నారు. బాపట్లలో విపరీతంగా దోమలు పెరిగిపోయని దోమల మందులు కొట్టే వారు లేరని కుక్కలు,కోతులు, ఎక్కడపడితే అక్కడ ప్రజల్ని కరుస్తున్నాయన్నారు.వార్డుల్లో లైట్లు వెలగడం లేదన్నారు.వార్డు కౌన్సిలర్ ఉంటే వార్డుల్లో సమస్య కౌన్సిలర్ దృష్టికి ప్రజలు తీసుకువెళ్లి ఆ పరిష్కారాన్ని ఆ వార్డు కౌన్సిలర్ పరిష్కరించేవారన్నారు.పేరుకే బాపట్ల జిల్లా మున్సిపాలిటీ ఎన్నికలు లేకపోవడం వలన మున్సిపాలిటీలో ఏ వార్డులో ఎంత ఖర్చు పెట్టింది ఎవరికీ తెలియటం లేదన్నారు.బాపట్ల మున్సిపాలిటీలో భారీ ఎత్తున కుంభకోణం జరుగుతుందని పర్రె కోటయ్య ఆరోపించారు. బాపట్లలో కొంత మంది రాజకీయ నాయకులు మున్సిపాలిటీ అధికారులను అడ్డం పెట్టుకొని టెండర్లు పిలవకుండా పేపర్ ప్రకటన చేయకుండా ఇష్టానుసారంగా పనులు చేస్తూ కొన్ని లక్షల రూపాయలు దండుకుంటున్నారని వెల్లడించారు. మున్సిపాలిటీలో ఏ పని జరిగినా పేపర్ ప్రకటన ద్వారా తెలియపరచి టెండర్ వేసి పనులు చేయించాలని కోరారు. బాపట్ల నియోజవర్గం ఇన్‌ఛార్జి కొచ్చర్ల వినాయరాజు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని చందోలు ఎస్సై ఆర్.స్వామి శ్రీనివాస్ అన్నారు. బుధవారం చందోలు హైవేపై ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారుడితో పాటు వెనక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలన్నారు.ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అధికారుల ఆదేశాల మేరకు అన్ని ప్రాంతాలలో తప్పనిసరిగా హెల్మెట్‌ను అమలు పరచడం జరుగుతుందని, వచ్చే నెల 1 నుండి తప్పనిసరిగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలన్నారు.హెల్మెట్ లేకపోతే రూ.1000 వరకు జరిమానా విధిస్తామన్నారు.ఈ మధ్యకాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ద్విచక్ర వాహనదారులకు జరుగుతున్నాయని హెల్మెట్ లేకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు వాటిని నివారించడానికి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని చెప్పారు.

పశు ఆరోగ్య శిబిరాలు పాడిరైతులకు మేలు

పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ వేణుగోపాల్

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రామాల్లో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలు పాడి రైతులకు ఎంతో ప్రయోజకరమని పశుసంవర్ధక శాఖ బాపట్ల జిల్లా అధికారి డాక్టర్ వేణుగోపాల్ అన్నారు.బుధవారం మండలంలోని దిండి గ్రామంలో పశుసంవర్ధక శాఖ,సత్య సాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరంను ముఖ్యఅతిథిగా హాజరైన అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుపోషకుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు పశుపోషకులకు ఎంతగానో దోహదపడతాయన్నారు. రైతులు తమ పశువులను సకాలంలో పురుగు మందులు,టీకాలు వేయించాలన్నారు. పద దూడలకు వైద్య పరీక్షలు చేయించుకోవాలని,గర్భం ఎదుగుదలకు అలాగే తిరగ గట్టే గేదెలకు మందులు వాడాలని రైతులకు సూచించారు.మినీ గోకులం,బహువార్షిక పశుగ్రాసాలు సాగు గురించి,పశుపోషకులకు సంబంధించి న పథకాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ శిబిరంలో సత్య సాయి సేవా సమితి వారు మందులు,100 జామ మొక్కలను రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏడీ బి.నాంచారయ్య, కూచిన పూడి పశువైద్యాధికారి డాక్టర్ ఎం.హేమ ప్రియ, సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు శ్రీనివాస రావు, గోవర్ధన్,పున్నయ్య శాస్త్రి,సంగమేశ్వర శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్యంతోనే అధిక పాల దిగుబడి

విశాలాంధ్ర-ముండ్లమూరు : పశువుల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే అధిక పాల దిగుబడి ఉంటుందని ముండ్లమూరు పశువైద్యాధికారిని ఎం విజయలక్ష్మి చెప్పారు. మండలంలోని తమ్మలూరు గ్రామంలో బుధవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడి పశువుల రైతులు పశువుల పట్ల అప్రమత్తంగా ఉండి ఏదైనా వ్యాధులు సంభవించినప్పుడు వైద్యులు సంప్రదించి వైద్య సేవలు పొందాలన్నారు. ఆవులకు గర్భకోశ వ్యాధులు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

1)చెన్నుపాటి వెంకట స్వామి గారి కుమారుడు చెన్నుపాటి రాంబాబు నివాసం ఫ్లాట్ నెం.501, శ్రీ నిలయ డీలక్స్ అపార్ట్‌మెంట్, నిర్మల నగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా మరియు 2)తాళ్ళూరి వెంకటేశ్వర్లు గారి కుమారుడు తాళ్ళూరి రమేష్, నివాసం డోర్ నెం.4-1-39, 1వ లైను, రామన్న పేట, గుంటూరు టౌన్ వారి వద్ద నుండి సంజాయిషీ పొందినవారైనందున యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్లు అయిన 1)చెన్నుపాటి రాంబాబు మరియు 2)తాళ్ళూరి రమేష్ ఇద్దరూ కలిసి గుంటూరు సిటీ, ఫ్లాట్ నెం.003, రామన్నపేట, కొరిటెపాడు నందు M/s. R AND R CONSTRUCTIONS' అను పేరుతో ఒక ఫర్మును ఏర్పాటుచేసి భాగస్వామ్యంతో వ్యాపారం నిర్వహించుకొను నిమిత్తం ది.29-10-2020వ తేదీన వారు ఇరువురు కలిసి ఒక పార్ట్‌నర్ షిప్ దస్తావేజు వ్రాయించుకుని దానిని డ.నెం. 311/2020గా గుంటూరు సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయం నందు రిజిస్ట్రేషన్ చేయించుకొని ఉన్నారు. అదేవిధంగా M/s. R AND R CONSTRUCTIONS' తరపున Managing partner గా చెన్నుపాటి రాంబాబు గారు వ్యవహరించే విధంగా ఏర్పాటు చేసుకుని ఇప్పటి వరకు దిగ్విజయంగా వారు ఇరువురు కలిసి వ్యాపారం నిర్వహించుకొను చున్నారు. పైన పేర్కొన్న నా క్లయింట్లు ఇద్దరికి వయస్సు పైబడినందున, ఆరోగ్య రీత్యా వ్యాపార కార్యకలాపాలు సరిగ్గా నిర్వహించలేకపోవుట కారణంగా పై తెలిపిన పార్ట్‌నర్ షిప్ దస్తావేజు రద్దు పరుచుకునేందుకు వారు ఇరువురు కలిసి నిర్ణయించుకోవడమైనది. భవిష్యత్తులో M/s. R AND R CONSTRUCTIONS' అను పేరుతో ఏటువంటి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించబోమని ఈ ప్రకటన ద్వారా యావన్మంది ప్రజానీకానికి తెలియపరచడమైనది.

దామచర్ల శ్రీనివాసరావు, అడ్వకేట్, గుంటూరు, సెల్: 8297230112

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

పామూరు తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర-పామూరు : రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలకు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. బుధవారం స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను ఆమె స్వీకరించారు. 454/6 లో గల 3.14 ఎకరాల నా భూమిని మరో వ్యక్తి ఆన్లైన్ చేపించుకొని అనుభవిస్తున్నాడని మౌలాలి అనే వ్యక్తి ఇచ్చిన అర్జీకి సంబంధిత విఆర్ఓ ను పిలిపించి సమస్యను పరిష్కరించాలని ఆమె ఆదేశించారు.మండలంలోని దూబగుంట పంచాయతీలో అసైన్మెంట్ భూములలో వెంచర్లు వేసి దోవలు లేకుండా అడ్డుకుంటున్నారని అదే గ్రామానికి చెందిన గన్నేపూడి చెన్నయ్య, మరో వ్యక్తి అర్జీ ఇచ్చారు. అలాగే గుమ్మంపాడు లో ఉన్న 150 ఎకరాల ప్రభుత్వ భూమి నీ స్వాధీనం చేసుకోవాలని అబ్బూరి శేషయ్య, దామచర్ల రవీంద్ర అనే వ్యక్తులు ఇచ్చిన అర్జీకి స్పందించి భూమికి సంబంధించిన రికార్డులను సమర్పించాలని విఆర్ఓలను ఆమె ఆదేశించారు. తహసీల్దార్ గత 15 రోజులుగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆధార్ కేంద్రాన్ని పట్టణంలో ఏర్పాటు చేయాలని విలేకర్లు కలెక్టర్‌ను కోరగా ఆధార్ కేంద్రంను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్యను ఆదేశించారు. అనంతరం మోపాడు రిజర్వాయర్లను శాసనసభ్యులు డాక్టర్ నరసింహారెడ్డితో కలిసి కలెక్టర్ సందర్శించారు. గతంలో గళ్ళుపడిన ప్రాంతంలో జైకో నిధులతో జరుగుతున్న పనులను పరిశీలించారు. వంద సంవత్సరాల బ్రిటిష్ వారు నిర్మించిన రిజర్వాయర్ కింద సాగు వివరాలను అధికారులను అడిగి ఆమె తెలుసుకున్నారు. ఆనకట్టను పటిష్టపరిచి వెడల్పు చేయాలని, రిజర్వాయర్ అభివృద్ధికి సహకరించి ఆయికట్టుదారులకు మేలు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వివరించగా ప్రతిపాదనలు తయారుచేసి పంపాల్సిందిగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రిజర్వాయర్ మ్యాపును పరిశీలించారు. కార్యక్రమంలో కనిగిరి ఆర్డీవో కేసవర్ధన్ రెడ్డి ఇరిగేషన్ డి ఈ విజయ భాస్కర్, ఏ సిహెచ్ ప్రసాద్, రిజర్వాయర్ సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, టీడీపీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యువ పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు, వైస్ చైర్మన్ మోర బోయిన నరసింహారావు, యారవ సంజీవ ప్రసాద్ రెడ్డి, అడుసు మల్లి ప్రభాకర్ చౌదరి, ఒంగోలు పార్లమెంటు టీడీపీ కార్యదర్శి సయ్యద్ బాబు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మోర బోయిన గిడ్డయ్య యాదవ్, దేవరపు మాల్యాద్రి, అమీర్ బాబు, కోటి రెడ్డి, మెంట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైల్ తనిఖీ

విశాలాంధ్ర-గిద్దలూరు : స్థానిక సబ్ జైల్‌ను జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ కె. శ్యాంబాబు తనిఖీ నిర్వహించారు. విచారణలో ఉన్న ఖైదీలను ఉంచే రూములను, అందులోని సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సదుపాయాలు బాగున్నాయా అని విచారణ ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. వారిపై ఉన్న కేసుల వివరములను అడిగి తెలుసుకున్నారు. కేసుల నుండి బయటకు వచ్చినవారు క్రమశిక్షణతో మెలగాలన్నారు. న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారు ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేసుకోవచ్చని, సంబంధిత మండల న్యాయసేవాధికార సంస్థకు అర్జీ పెట్టుకోవచ్చన్నారు.అరెస్టు, బెయిల్, ఉచిత న్యాయ సహాయం గురించి తెలియజేశారు .విచారణలో ఉన్న ఖైదీలు బెయిల్ కోసం అప్లికేషన్ పెట్టుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ ఇన్చార్జి సూపర్డెంట్ పి. రవీంద్రనాథ్ ,లీగల్ ఎయిడ్ న్యాయవాది చల్లగాలి. పోలయ్య, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి.మధుసూధనరావు, సబ్ జైల్ సిబ్బంది మరియు విచారణలో ఉన్న ఖైదీలు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలో కొంగలవీడు మరియు తిమ్మాపురం గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ, ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ సహాయకులు ఈ-పంట కి సంబందించి ఈ-కే. వై. సి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి,గ్రామ వ్యవసాయ సహాయకులు కళ్యాణి, భవాని పాల్గొన్నారు.

లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మొక్కజొన్నలో లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసినట్లయితే పురుగుల ఉధృతిని తగ్గించవచ్చని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫారుక్ అన్నారు. స్థానిక రైతు సేవ కేంద్రంలో బుధవారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు కే బాలాజీ నాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు టి శోభారాణి, రైతులు పాల్గొన్నారు.

వరిలో అగ్గి తెగులు నివారణ చర్యలు

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండల పరిధిలోని పాకాల మరియు మూలగుంటపాడు గ్రామాలలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగినది. వ్యవసాయ అధికారి రైతులతో మాట్లాడుతూ పీఎం కిసాన్ లబ్ధి పొందే ప్రతి రైతు మార్చి 31 కల్లా రైతు రిజిస్ట్రేషన్ స్థానిక రైతు సేవా కేంద్రాలలో చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు. అనంతరం పాకల గ్రామంలో క్షేత్ర సందర్శనలో భాగంగా వరి పంట ను పరిశీలించారు. . ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ జహీర్, గ్రామ వ్యవసాయ సహాయకులు కిషోర్ మరియు సురేష్, భవాని పాల్గొన్నారు.

కొండపి ఎంపీడీవోకి ఘన సన్మానం

విశాలాంధ్ర-కొండపి : కొండపి మండల అభివృద్ధి అధికారి బి రామాంజనేయులు ఉత్తమ ఎంపీడీవో గా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవటంతో బుధవారం కార్యాలయ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా దృశ్యాలు ఒక కప్పి సన్మానించారు. గణతంత్ర దినోత్సవం రోజున ఉత్తమ ఎంపీడీవో గా బి రామాంజనేయులు అవార్డు అందుకోవటం సంతోషంగా ఉందని కార్యాలయ సిబ్బంది తెలిపారు. కార్యాలయ సిబ్బందితోపాటు వివిధ గ్రామపంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలో జంగిల్ క్లియరెన్స్

విశాలాంధ్ర-కొండపి : మండలంలోని కే ఉప్పలపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు గుండపనేని రామ్మూర్తి నాయుడు తన సొంత నిధులతో జెసిబి తో బుధవారం జింగిల్ క్లియరెన్స్ పనులు మొదలు పెట్టించాడు. పాఠశాలలోని విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పాఠశాల ఆవరణ శుభ్రపరిచే కార్యక్రమం లో భాగంగా రామ్మూర్తి నాయుడు జంగిల్ క్లియరెన్స్ పనులను చేయిస్తున్నట్లు పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ శర్మ తెలిపారు. జంగిల్ క్లియరెన్స్ పనులను దగ్గరుండి పాఠశాల సిబ్బంది పర్యవేక్షించారు.

రైతులకు నీటి కుంటలు మంజూరు చేస్తాం

జిల్లా ఉద్యాన శాఖ అధికారి వై.గోపీచంద్

విశాలాంధ్ర-పుల్లలచెరువు : జిల్లా ఉద్యాన శాఖ అధికారి వై గోపీచంద్ బుధవారం మండలంలోని కవలకుంట్ల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండ్ల తోటలు ఉన్న రైతులకు నీటి కుంటలు మంజూరు చేస్తామన్నారు. రైతులు అధిక ఆదాయాన్ని ఇచ్చే పండ్ల తోటల వైపు మొగ్గు చూపాలని కోరారు. ఏప్రిల్ తర్వాత పాత బత్తాయి మరియు నిమ్మ తోటలను బాగు చేసుకోడానికి పునరుద్ధరణ పథకం అందిస్తామని తెలిపారు. మిరప తోటలు వర్షాల వలన తాలు కాయ ఎక్కువగా రావడం, నల్ల తామర పురుగు వలన బాగా నష్టం జరిగిందని, మార్కెట్ రేటు కూడా ఆశాజనకంగా లేకపోవడంతో రైతులు నిరాశలో ఉన్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ పంటలో నమోదు చేసుకున్న వారికి పంట భీమా వర్తిస్తుందని తెలిపారు. మిరప రైతులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, విచక్షణా రహితంగా పురుగు మందులు వాడకుండా ఖర్చు తగ్గించుకోవాలని, కాయలు ఆరబోసేటపుడు తాలుకాయలను వేరు చేసి ఆరబోసుకోవాలని సూచించారు. రబీలో ఈ పంట నమోదు చేసిన పొలాలను పరిశీలించారు. ఉద్యాన శాఖ ద్వారా అందుబాటులో ఉన్న పథకాలను గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకుల ద్వారా తెలుసుకోని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. మండల అధికారి నాగిరెడ్డి పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం



విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని 21 పంచాయతీలలో బీసీ, ఇడబ్ల్యూ ఎస్ కార్పొరేషన్ల ద్వారా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్, జనరిక్ మెడికల్ షాపులకు, సంబంధించిన రుణాల మంజూరుకు అర్హత ఉన్న లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు.

ఈ నెల 30న అనగా గురువారం ఉదయం నుండి ఫిబ్రవరి 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఓబిఎమ్ ఎంఎస్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని , పూర్తి సమాచారం కోసం మీ పరిధిలో ఉన్న సచివాలయాన్ని సంప్రదించాలని ఆయన తెలిపారు.

ఒప్పందంతోనే మొక్క జొన్న సాగు

ఏఓ లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-దొనకొండ: రబీ పంట కాలంలో ఆయా కంపెనీలతో ఒప్పందం చేసుకున్న తర్వాతనే మొక్కజొన్న సాగు చేయాలంటూ వ్యవసాయాధికారి ఎన్.లక్ష్మీనారాయణ తెలిపారు. మండలంలోని కొచ్చెర్లకోట రైతు సేవా కేంద్రం పరిధిలోని రైతులతో ఆయన మాట్లాడుతూ మండలంలో పలు కంపెనీలు సుమారు 100 ఎకరాల్లో మొక్క జొన్న విత్తన ఉత్పత్తి కోసం నాటారని, రైతులు తప్పక ఒప్పంద పత్రాలు వ్రాయించుకుని భద్రపరచుకోవాలన్నారు. లేనట్లయితే భవిష్యత్‌లో వచ్చే పరిణామాలకి వారే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందంటూ హెచ్చరించారు. తక్కువ కాలంలోనే అధిక దిగుబడి, ఎక్కువ ధర ఇస్తామంటూ కంపెనీల వారు వారు చెప్పే నోటి మాటలను నమ్మవద్దని, ఏ విషయమైనా ఒప్పంద పత్రాల్లో వ్రాత పూర్వకంగా ఇవ్వాలంటూ కంపెనీల వారిని డిమాండ్ చేయాలని సూచించారు. అనంతరం బసిరెడ్డిపల్లి, సిద్ధాయపాలెం, కొచ్చెర్లకోటలో సాగులో ఉన్న మొక్క జొన్న, మినుము, మిరప పంటలను పరిశీలించి పలు సమస్యలకు సలహాలందించారు. ఆయన వెంట సహాయకులు ఈశ్వరరెడ్డి, రైతులున్నారు.

అద్దంకి మున్సిపాలిటీలో మెప్మా స్టాల్

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం మెప్మా ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్ స్టాల్ ఏర్పాటు చేశారు. మెప్మా ద్వారా తీసుకున్న రుణాలతో స్వయంసహాయక సంఘ సభ్యులు విక్రయించుకుంటున్న జూట్ బ్యాగులు, పచ్చళ్ళు, తిను బండారాలు, చీరలు తదితర వస్తువులను స్టాల్ నందు ప్రదర్శించారు. మెప్మా సిటి శ్రీలత మాట్లాడుతూ ప్రతినెల ఒకరోజు మెప్మా ఆధ్వర్యంలో స్టాల్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

సుధాలక్ష్మికి సన్మానం

విశాలాంధ్ర - నిజాంపట్నం : నిజాంపట్నం సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్సుగా పనిచేస్తున్న పి.సుధాలక్ష్మి విధి నిర్వహణలో తాను చేసిన సేవలకు అలాగే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించినందుకు గుర్తింపుగా 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆ రోజున జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ నర్సుగా ప్రశంసాపత్రం, అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను బుధవారం ఆసుపత్రిలో వైద్యులు డాక్టర్ చిన్న గురువులు, డాక్టర్ శ్రీపతి, డాక్టర్ అనూష, నర్సులు, వైద్య సిబ్బంది కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

వయోజనులకు అక్షరాస్యత అందించటమే ఉల్లాస్ లక్ష్యం: మనోరంజన్

విశాలాంధ్ర - పర్చూరు : వయోజనులకు విద్యనందించడమే ప్రధాన లక్ష్యం అని వయోజన విద్య పర్యవేక్షకులు మనోరంజన్ తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం సీసీలకు, వివోఏలకు, వాలంటీర్ టీచర్లకు ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు చదవటం, రాయటం నేర్పించి వయోజనులకు అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత వంటి అంశాలను నేర్పించడమే ప్రధాన లక్ష్యమని, అభ్యసన పూర్తయిన తర్వాత ప్రభుత్వం వారు నిర్వహించే పరీక్షలకు అర్హులని తెలిపారు. గ్రూపులలోనే సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపిఎం రామకృష్ణ, సీసీలు, వివో ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయ అధికారి రంగాకృష్ణ రైతులను కోరారు. బుధవారం మండలంలోని హుస్సేన్ పురం, కొటాలపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఫార్మర్ హొటల్ నందు నమోదు చేసుకోవాలని అందుకు సంబం ధించిన డాక్యుమెంట్లను సచివాలయాల్లో ఉన్న వీఏఏలను అందజేయాలని తెలిపారు.

పాథమిక వైద్యశాల తనిఖీ

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక ప్రాథమిక వైద్యశాలను సాధారణ తనిఖీలలో భాగంగా బుధవారం జిల్లా వైద్యశాఖ అధికారి పి వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు రోగులకు అందుతున్న వైద్యం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్ 14వ తేదీ నుండి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు జరుగుతున్నదని ఈ స్క్రీనింగ్ టెస్ట లలో బీపీ షుగర్ క్యాన్సరు థైరాయిడ్ తెలుస్తాయని ప్రతి రోజు వైద్యశాల నుండి ముగ్గురు తో కలిసి రోజుకు ఐదు గృహాల సభ్యులను గాని లేక 30 మందిని ఈ స్క్రీనింగ్ ద్వారా టెస్ట్ చేయడం జరుగుతుందని 30 యాప్ ద్వారా ఈ టెస్టింగ్ రిపోర్టులో జిల్లా లో ఉన్న రిమ్స్ హాస్పటల్ ఊపి విభాగం పంపడం జరుగుతుందని వారు నిర్ధారిస్తారన్నారు. వారికి పింక్ కలర్ కార్డు అందజేస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యశాల డాక్టర్ పి ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

చేనేతలకు రుణాలు ఇవ్వండి

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : చేనేత కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. చేనేత కుటుంబాల జీవన పరిస్థితులపై సంబంధిత అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. చేనేతలకు విరివిగా రుణాలు ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. చేనేత వృత్తిలో ఉన్న వారంతా కూలి చాలక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అర్హులైన వారందరికీ ముందుగా గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. జాయింట్ లైబిలిటీ గ్రూపులు ఏర్పాటుచేసి నేత కార్మికులను సభ్యులుగా చేర్చాలన్నారు. వారందరికీ రుణ సదుపాయం కల్పించేలా చేనేత జౌళి, బ్యాంకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రక్రియ సమర్ధంగా నిర్వహించడానికి అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. చేనేత పార్క్ అభివృద్ధిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆయన ఆదేశించారు. పార్క్ ఏర్పాటుతో చేనేత కార్మికులకు బహుళ ప్రయోజనాలు ఉంటాయన్నారు. తద్వారా జీవనోపాధి మెరుగుపడుతుందన్నారు. చేనేత ముద్ర పథకం కింద 1,044 మందికి రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. ఇప్పటివరకు 870 దరఖాస్తులు నేతన్నల నుంచి వచ్చాయన్నారు. వాటిని తక్షణమే పరిశీలించి అర్హులందరికీ రుణ సదుపాయం కల్పించాలన్నారు. మిగిలిన వారికి రుణాలు అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. రుణాల కొరకు చేనేత జౌళి, డిఆర్‌డిఏ, బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. చేనేతలకు మేలు చేయడమే లక్ష్యంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచనలు చేశారు. ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు నాగమల్లేశ్వరరావు, ఎల్‌డిఎం శివకృష్ణ పాల్గొన్నారు.

మాజీ సైనికులు సేవలు అభినందనీయం

మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : సమాజ సేవలో మాజీ సైనికులు ముందు ఉండి ఆర్థిక సహాయ సహకారాలు అందించడం అభినందనీయం మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పేర్కొన్నారు. విజయనగరానికి చెందిన నేతాజీ సుభాష్ చంద్ర బోస్ మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులు మాజీ సైనికులు పి.మన్మథరావు వయసులో చిన్నవాడు అయినప్పటికీ సమాజ సేవలో ముందుదటం అభినందనీయమా న్నారు. భారతదేశానికి రక్షణ వలయంగా సేవలు అందిస్తున్న త్రిదళాలలో ఒకటైన నావికా దళం నుంచి రిటైర్మెంట్ తరువాత కూడా బాధ్యత కలిగిన మాజీ సైనికుడిగా సమాజ సేవను కొనసాగిస్తూ తమ నేతాజీ మాజీ సైనిక సంఘం యొక్క వార్షికోత్సవం దినోత్సవం సందర్భంగా 24వ సారి రక్తదానం చేయటం స్ఫూర్తిదాయకం అని కొనియాడి, ప్రతి ఒక్కరూ మాజీ సైనికుడు మన్మథ రావును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విజయనగరంలోని యూత్ హాస్టల్‌లో మాజీ సైని కులు ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని సంద ర్శించిన సందర్భంగా 24వ సారి రక్తదానం చేసిన మాజీ సైనికుడు పి.మన్మథరావుకు విజయ బ్లడ్ సెంటర్ (విజయనగరం)వారిచే జారీ చేయబడిన ప్రశంసాపత్రం మెమెంటో అందజేసి సత్కరించారు.

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు

విశాలాంధ్ర - బాపట్ల : ద్విచక్ర వాహనాలదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని బాపట్ల డిఎస్పి రామాంజనేయులు తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పీ స్థానిక పట్టణ పోలీస్ అధికారులు సిబ్బందితో బాపట్ల పట్టణంలో హెల్మెట్ ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకే హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించా మన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణించే వారిలో అధిక శాతం ద్విచక్ర వాహనదారులే ఉంటు న్నారన్నారు. ఎక్కువ శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వలన మరణాలకు గురవుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు ప్రధానంగా తల భాగంలో గాయాలు అవుతాయన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల తలకు గాయాలు కాకుండా రక్షణ పొందే అవకాశం ఉంటుందన్నారు. వచ్చే నెల 1 నుండి ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు హెల్మెట్ ధారణ తప్పనిసరి చేస్తున్నామన్నారు. వాహనాన్ని నడిపే వారే కాకుండా వెనక కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తే చట్టప రమైన చర్యలు తీసుకోవడంతోపాటు చలనాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రాంబాబు, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

గుంతల పూడ్చివేత

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల ప్రాంతం నుండి వెళ్ళే జాతీయ రహదారి ఎన్ హెచ్ 216పై గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాలు నివారించుటలో భాగంగా చీరాల మండలం ఈపురుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి రోడ్డుపై ఉన్న గుంతలను సరిచేసి పూడ్చారు. ఈ కార్యక్రమాన్ని ఎస్సై ఏ.చంద్రశేఖర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డుపై వెళ్ళే వాహనాలు గుంతలు ఉండటం వల్ల మరమ్మత్తులకు గురి అవుతూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. గుంతలను సరిచేయడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చునన్నారు.

బగళాముఖీ అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి దేవినేని

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీబగలాముఖి అమ్మవారి ఆలయానికి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుటుంబ సమేతంగా బుధవారం ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడకు చెందిన వేద పండితుల ఆధ్వర్యంలో పూర్ణాహుతి కార్యక్రమాలు వైభవంగా జరిపించారు.

వైసీపీ హాయంలోనే ఆర్థిక విధ్వంసం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ఆర్థిక విధ్వంసం సృష్టించి ప్రజలపై అ ప్పులు కుప్పలుగా భారంచేసి మోపిన వైసీపీ ప్రభుత్వం ప్రజలకు శాపంగా మారిందని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మద్దినేని హరిబాబు అన్నారు. మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు బాపట్ల పార్లమెంట్ టి ఎన్ టి యు సి ఆర్గనైజింగ్ సెక్రటరీ పావులూరి నారాయణస్వామి చౌదరి టిఎన్‌టియుసి మండల అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు తెలుగు మహిళ అధ్యక్షురాలు నార్నే మాధవిలత మండల కార్యనిర్వాహక కార్యదర్శి రావుల సుబ్బారావు చెరుకూరి బోస్ నల్లగట్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.